ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, జనవరి 28, 2026 | సంపుటి - 22 | సంచిక 126 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## బహిరంగంగా వెళ్తే రహస్యం ఎలా అవుతుంది..?

- మంత్రుల భేటీపై సోషల్ మీడియా, కొన్నిప్రసార మాధ్యమాల్లో 'విష ప్రచారం'
- అందరి ముందే ఒకే కారులో వెళ్లాం.. దాపరికాలు లేవు
- క్యాబినెట్ అనేది ఒక యూనిట్...
- పాలనను సమన్వయం చేసుకోవడం మా బాధ్యత
- మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పైనే మా భేటీలో ప్రధాన చర్చ
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

2





## అద్భుత ఘట్టం.. ఆవిష్కృతం

7 వివరాలు

### నేటి నుంచే వనదేవతల మహాజాతర

- మూడు రోజుల పాటు తల్లులకు ప్రత్యేక పూజలు
- నేడు సారలమ్మ.. రేపు సమ్మక్క గద్దెలపై కొలువుదీరనున్న వనదేవతలు
- భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మేడారం, (నినాదం):

మేడారం అడవిలో అద్భుతఘట్టం ఆవిష్కృతం కానుంది. నేటి నుంచి వనదేవతల మహాజాతర ప్రారంభం కాబోతుంది. ప్రపంచ వ్యాప్తంగా మేడారం మహాజాతర కీర్తిని చాటేలా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మూడు రోజుల పాటు జరిగే ఈ మహాజాతరకు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల నుంచి భక్తులు తరలి రాబోతున్నారు. మహా జాతరకు 2నుంచి 3 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని అధికారుల అంచనా వేస్తున్నారు. దీనికి తగ్గట్లుగా ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది.

## ఫిబ్రవరి 11న మున్సిపోల్స్

12న అవసరమైతే రీపోలింగ్




### నేటినుంచే నామినేషన్ల స్వీకరణ..30 వరకు గడువు

### ఫిబ్రవరి 13న కౌంటింగ్ ..అదేరోజు ఫలితం వెల్లడి

- మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా
- 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపిక
- 31న నామినేషన్ల పరిశీలన.. ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణ
- వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- షెడ్యూల్ ప్రకటించిన కమిషనర్ రాణి కుముదిని





హైదరాబాద్,జనవరి27(నినాదం):

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల ప్రక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు

▸▸తరువాయి 2లో..

## జిందాల్ పవర్ ప్లాంట్‌తో వాతావరణ కాలుష్యం

- అనుమతి లేకుండానే నిర్మాణ పనులు
- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా

2

కాకినాడ,జనవరి27(నినాదం): పెద్దాపురం మండలం ఆనూరు పంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా నిర్మించ తలపెట్టిన జిందాల్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆర్డీఓ కార్యాలయం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

## ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

- రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు
- కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

హైదరాబాద్,జనవరి27(నినాదం):



తెలంగాణ ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత పదేళ్లలో ఆనాటి పాలకుల స్వార్థపూరిత నిర్ణయాల వల్ల రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. గడచిన రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనల మేరకు భ్రష్టుపట్టిన వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు.

▸▸తరువాయి 2లో..

## నేను చెబుతున్న మొదటి దయ్యం అతనే

- అతనే గుంపు మేస్త్రీ రేవంత్‌కు గూఢచారి
- కెసిఆర్ ఎన్ని ఇడ్లీ తిన్నాడన్నది చేరవేసే ఏజెంట్
- మాజీ ఎంపి సంతోష్ రావుపై మండిపడ్డ కవిత

2

హైదరాబాద్,జనవరి27(నినాదం):



తాను చెప్పిన మొదటి దయ్యం సంతోష్ రావేనని తెలంగాణ జాగ్రుతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఉద్యమకారులకు ఉద్యమ నాయకుడిని దూరం చేసింది అతనేనని కవిత ఘాటుగా విమర్శించారు. గద్దర్ లాంటి నాయకులు గేటు బయట ఉండాల్సి వచ్చిందంటే దానికి కారణం ఆయనేనని ఆరోపించారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.బీఆరఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగ[illegible]తి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన కామెంట్స్ చేశారు.



12 వివరాలు

## దోచుకుంటున్న కార్పొరేట్ స్కూళ్లు

- నేను విద్యామంత్రి అయితే వాటిని మూయించేస్తా
- నల్లగొండలో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ స్కూలు నిర్మాణం
- 8కోట్లతో అత్యాధునికంగా నిర్మాణం
- రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## బడ్జెట్ పద్దులకు తుది మెరుగులు

- నార్త్ బ్లాక్‌లో హల్వా వేడుకలు
- పాల్గొన్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్
- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలపై అఖిలపక్షం
- వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



న్యూఢిల్లీ,జనవరి27(నినాదం):

ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను ఆర్థిక శాఖ కార్యాలయం నార్త్ బ్లాక్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి పంకజ్ చౌధరీ పాల్గొన్నారు. అలాగే ఆర్థిక శాఖ పరిధిలోని అన్ని విభాగాల కార్యదర్శులు, బ్జడెట్ రూపకల్పనలో భాగమైన అధికారులు కూడా హాజరయ్యారు. అనంతరం ఆమె బ్జడెట్ ప్రెస్‌ను పరిశీలించారు. ప్రింటింగ్, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా తొమ్మిదోసారి. ఒక వైపు అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, మరోవైపు మన దేశం 7.4శాతం వృద్ధి సాధిస్తున్న తరుణంలో ఈ బడ్జెట్ వెలువడనుంది.

▸▸తరువాయి 2లో..

## టిడిపిలో కార్యకర్తలే అధినేతలు

5

- యువతకు పార్టీలో సముచిత స్థానం
- అన్ని పదవుల్లో సామాజిక న్యాయసూత్రం
- పార్లమెంటరీ కమిటీ శిక్షణ తరగతుల్లో లోకేశ్
- యువగళం పాదయాత్రకు మూడేళ్లు పూర్తి
- పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు



## భారత్, ఈయూ మధ్య స్వేచ్ఛావాణిజ్యం

### ఒప్పందం కుదిరిందన్న ప్రధాని మోడీ

### వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు

న్యూఢిల్లీ,జనవరి27(నినాదం):



భారత్`ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్`ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం గోవాలో ఇండియా ఎనర్జీ వీక్` 2026ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ట్రేడ్ డీల్ గురించి మాట్లాడారు. ఈ ఒప్పందంతో భారత్, ఐరోపా ప్రజలకు అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోనే

▸▸తరువాయి 2లో..



## చారిత్రక తుమ్మల చెరువుకు పర్యాటక వెలుగు తెచ్చే దిశగా అడుగులు

**అశ్వాపురం, జనవరి 27 (నినాదం):**



మండల పరిధిలోని కాకతీయుల నాటి చారిత్రక తుమ్మలచెరువులో మంగళవారం సాయంత్రం గిరిజనాభివృద్ధి అధికారి బి. రాహుల్ తుమ్మలచెరువులో ఏర్పాటు చేసిన బోటింగ్‌లో పాల్గొని,సౌంద ర్యాన్ని ఆస్వాదిస్తూ బోటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య పాల్గొని, తుమ్మలచెరువుకు ఉన్న చారిత్రక ప్రాధాన్యతను గుర్తు చేశారు. కాకతీయుల కాలం నాటి ఈ చెరువును సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని, భవిష్యత్ తరాలకు ఇది పర్యాటక ఆకర్షణగా మారేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మొండికుంట మాజీ సర్పంచ్ మర్రిమల్లారెడ్డి,గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థులా.. పనిమనుషులా!?

**పుస్తకాలు పట్టాల్సిన చేతులతో గరిటెలు పట్టిస్తున్నారు**

**పనిచేయాల్సిన వర్కర్లు తాపీగా ముచ్చట్లు..**

**ముద్దలు ముద్దలుగా అన్నం.. నీళ్ల చారు..**

**మణుగూరు బీసీ బాయ్స్ హాస్టల్‌లో నిర్వహణ అస్తవ్యస్థం**

**హెచ్ఎం, వార్డెన్ నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అఖిల్, మండల బాధ్యులు మనోజ్**







**మణుగూరు, జనవరి27(నినాదం)**

మణుగూరు మహాత్మ జ్యోతిభాపూలే ట్రైబల్ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ విద్యార్థుల పరిస్థితి దారుణంగా మారిందని, విద్యార్థుల చేతుల్లో పుస్తకాలకు బదులు గరిటెలు పెట్టి పనిమనుషుల్లా పనులు చేయించుకుంటున్నారని, వారితోనే తోటి విద్యార్థులకు భోజనాలు పెట్టిస్తున్నారని, పనిచేయాల్సిన వర్కర్లు తాపీగా ముచ్చట్లు పెట్టుకుంటున్నారని, విద్యార్థులు తినే అన్నం సైతం ముద్దలు ముద్దలుగా, సాంబారు నీళ్ల చారులా ఉందని, ఈ భోజనం విద్యార్థులు ఎలా తింటారని, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అఖిల్, మండల బాధ్యులు మనోజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మణుగూరు ఎంజెపిటిబిసిడబ్ల్యూఆర్ బాయ్స్ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పరిస్థితులను చూసి నిర్ఘాంతపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పనిచేయాల్సిన వర్కర్లు ముచ్చట్లు పెట్టుకుంటున్నారని, చదువుకోవాల్సిన విద్యార్థులు మాత్రం పనిమనిషుల్లా పనిచేస్తున్నారని తెలిపారు. ఇద్దేంటని స్కూల్ హెచ్ఎంను అడిగితే ఫుడ్ లీడర్స్ ఇక్కడ ఎప్పటి నుండో అలానే చేస్తున్నారని, వాళ్లు పనిచేస్తే తప్పేముందంటూ చాలా దురుసుగా సమాధానం చెప్పారని, పనిచేయాల్సిన వారు పనిచేయకుండా పిల్లలతో పనిచేపించడాన్ని కూడా హెచ్ఎం సమర్ధించుకోవడం విడ్డూరంగా ఉందని, హాస్టల్ నిర్వహణ సైతం అస్తవ్యస్థంగా ఉందని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి హాస్టల్‌లో హెచ్ఎం, వార్డెన్ అనుసరిస్తున్న తీరుపై తగిన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





# ఖమ్మం నగరాభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

**మంత్రి తుమ్మల**

**రజక భవన్‌తో కార్మిక వర్గానికి ఊరట**

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 27 (నినాదం):**

ఖమ్మం నగరాన్ని ప్రశాంత, పచ్చని, ప్రగతిశీల పట్టణంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోం దని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంగళవారం ఖమ్మం నగరంలోని 36వ డివిజన్ లో రూ.63 లక్షల అంచనా వ్యయం తో నిర్మించనున్న రజక భవన్‌కు మంత్రి శంఖుస్థాపన చేశారు. అలాగే రూ.2.43 కోట్ల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ నగరంలో ప్రజలకు అవసర మైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు, సిబ్బంది సంఖ్యను పెంచి రోజుకు 12 గంట ల పాటు వైద్య సేవలు అందుబా టులోకి తీసుకురావాలని సూచిం చారు. పట్టణ పీహెచ్‌సీలతో జిల్లా కేంద్ర ఆసుపత్రిపై భారం తగ్గి, మ ధ్యతరగతి, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు.కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నా రహదారులు ఇరుకుగా ఉంటే ప్రయోజనం లేదని, జనాభా కు అనుగుణంగా రోడ్ల విస్తరణ చేస్తే వ్యాపార అభివృద్ధి సాధ్యమవు తుందని మంత్రి పేర్కొన్నారు. రోడ్ల విస్తరణతో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, నగరం సుందరంగా మారుతుందని తెలిపారు. కస్బా బజార్ విస్తర ణతో బ్రాండెడ్ షోరూములు ఏర్ప డి వాణిజ్య కార్యకలాపాలు పెరిగా యని ఉదాహరణగా చెప్పారు.రజక భవన్ నిర్మాణంతో కార్మిక వర్గానికి మౌలిక వసతులు మెరుగు పడతాయని, వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. రోడ్ల విస్తరణలో నష్టపోయిన వారికి అన్ని విధాల న్యాయం చేస్తామని హామీ ఇచ్చా రు. అన్ని కులాలు, వర్గాలు సామ రస్యంగా జీవించేలా ఖమ్మం నగర అభివృద్ధి జరగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, ఆర్డీవో నర్సింహా రావు, కార్పొరే టర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలను సమస్యలు లేని

# ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దిన సర్పంచ్

**ఆర్మూర్, జనవరి 27 (నినాదం)**





నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని గాండ్ల పెట్ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల లో విద్యార్థులకు, విద్య బోధించే ఉపాధ్యాయులకు అన్ని వసతులు మెరుగుగా ఉండేందుకు, పాఠశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా ఇటీవలే నూతనంగా ఎన్నికైన గాండ్ల పేట్ గ్రామ సర్పంచ్ సుభాష్, ఉప సర్పంచ్ శ్యామ కళానరేష్, వార్డు సభ్యులు, కార్యదర్శి సైతం కలిసి తీర్మానించి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సమస్యలు లేని ఆదర్శ పాఠశాల స్థానిక సర్పంచ్ సుభాష్ తీర్చిదిద్దారు. ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాల లో గల గదులను, స్లాబ్ ను, స్టోర్ రూమ్ను, వంట గదులను, విద్యార్థుల,మూత్రశాలలు మరుగుదొడ్లను మరమ్మత్తులు చేయించి, రంగులు వేసి, అందంగా తీర్చిదిద్దారు. అంతేకాకుండా పాఠశాలలో గల అంగన్వాడి కేంద్రంలో గల చిన్నారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, అట్టిభవనము సైతం మనమత్తులు చేయించి, రంగు రంగులు వేయించి అందంగా తీర్చిదిద్దల మీద కాకుండా సమస్యలు లేని అంగన్వాడి కేంద్రంగా తీర్చిదిద్దారు. ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు తాగునీటి సౌకర్యం సైతం అందించేందుకు నూతన ట్యాంకులను, నూతన పైప్ లైన్లను, మరో ఫిల్టర్ వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసి గాండ్ల పేట్ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, అందులోనే గల అంగన్వాడి కార్యాలయ భవనం సమస్యలు లేని, అన్ని వసతులతో అందంగా తీర్చిదిద్దిన సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యుల పట్ల గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా అభివృద్ధిలో సిఎస్ఆర్ కీలక పాత్ర

**కార్పొరేట్ సంస్థలు మరింత దృష్టి సారిస్తే మరింత అభివృద్ధి**

**గిరిజనుల అభ్యున్నతికి విశేష కృషి**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**గిరిజన భవనంలో సీఎస్ఆర్ సమ్మిట్ ఏర్పాటు**

**జిల్లాలో నెలకొన్న సమస్యలు, కావలసిన వనరులపై పవర్ ప్రజెంటేషన్**







**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి27(నినాదం)**

జిల్లాలో ఎక్కువ శాతం గిరిజనులు నివసిస్తుంటారని, జిల్లా, గిరిజనుల అభివృద్ధికి సిఎస్ఆర్ కీలక పాత్ర పోషిస్తుందని, గిరిజనుల సమస్యలు, వారి జీవనశైలి, అవసరాలపై కార్పొరేట్ సంస్థల సహకారంతో అభివృద్ధి దిశగా తీసుకొని పోవచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సిఎస్ఆర్ బృందం సభ్యులకు సూచించారు. మంగళవారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనములో ఏర్పాటు చేసిన సిఎస్ఆర్ సమ్మిట్‌లో ఐటీడీఏ పీవో బి.రాహుల్, సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్టతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో నెలకొన్న సమస్యలు, కావలసిన వనరుల గురించి సిఎస్ఆర్ బృందం సభ్యులకు పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భౌగోళికంగా నాలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ ఛత్తీస్గడ్, తెలంగాణ, మధ్యప్రదేశ్ సరిహద్దులలో ఉండటం వలన గిరిజన కుటుంబాల అభివృద్ధికి ఎంతో అణువుగా ఉందని అన్నారు. ముఖ్యంగా ఈ జిల్లాలో గిరిజనులతో పాటు పక్క రాష్ట్రాల గుత్తి కోయ కుటుంబాలు కూడా నివసిస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా గిరిజనులకు విద్యా వైద్యం గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, సన్న చిన్న కారు రైతులకు వ్యవసాయంలో మెలుకువలు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, చిన్నారులకు న్యూట్రిషన్ పరంగా జాగ్రత్తలు, అంగనవాడి సెంటర్స్, పాఠశాలలు, పీహెచ్సీలు, క్రీడాకారులకు ప్రోత్సాహం, ఎస్‌హెచ్‌జి గ్రూపులకు అవగాహన కల్పించి వివిధ వృత్తులలో ప్రోత్సాహం అందించడం, పై చదువులకు ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తే చాలా వరకు అభివృద్ధి దిశగా గిరిజనులు పయనిస్తారని సూచించారు. ముఖ్యంగా ఈ జిల్లాలో అంగన్‌వాడి భవనాల నిర్మాణం, వాటిని ఆధునీకరించి న్యూట్రిషన్ బాలామృతం వంటి సామన్లు భద్రపరుచుకునే సౌకర్యం కల్పించడం, పాఠశాలల్లో టాయిలెట్, వాష్రూమ్స్, అదనపు గదులు, విద్యుత్ సౌకర్యం కల్పించడం, మారుమూల ప్రాంతములోని పీహెచ్సీలలో అంబులెన్స్, మెడికల్ కాలేజీలకు వాహన సౌకర్యం, గిరిజన గ్రామాలలోని ప్రతి రైతులకు ఎస్‌హెచ్‌జి గ్రూపుల ద్వారా పంటలు వేసుకునే విధానములో అవగాహన కల్పించడం, వికలాంగులకు సదరన్ సర్టిఫికెట్లు అందించి వారి ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షించడం, నిరుద్యోగ యువతకు గ్రామాలలో సహజంగా దొరికే వనరులతో జీవనోపాధి పొందడానికి కృషి చేస్తున్నామని, ఐఐటి, ట్రిబుల్ ఐటీ, నీట్ కాంపిటేటివ్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కొరకు లైబ్రరీలలో బుక్స్ ఏర్పాటు చేస్తున్నామని, కంప్యూటర్ల సరఫరా, చలికాలంలో ప్రతి ఆశ్రమ పాఠశాల, వసతిగృహాలకు షెటర్లు వేడి నీరు సరఫరా చేయడానికి సోలార్ వాటర్ హీటర్ పంపిణీ చేస్తున్నామని, అంగనవాడి సెంటర్లో న్యూట్రి గార్డెన్ ఏర్పాటు చేసి వివిధ రకాల కూరగాయల మొక్కలు ఆర్గానిక్తో పండించే విధంగా అవగాహన కల్పిస్తున్నామని, క్రీడాకారులను ప్రోత్సహించడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, నిరుద్యోగ యువకులకు ఆర్గానిక్ పంటలు వేసుకునే రైతులకు బయోచ్చారు తక్కువ రేటుతో ఎరువులు తయారు చేసే వాటి మీద శిక్షణ అందించామని, చాలా చోట్ల యువకులు బయోచారు ద్వారా ఎరువులు సరఫరా చేస్తున్నారని, లవ్లీ ఓల్డ్ సంస్థ ద్వారా మారుమూల గిరిజన రైతులకు అవగాహన కల్పించి, నర్సరీల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, నీరు నిలువచేసే ఇంకుడు గుంతల నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టి గిరిజన రైతులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. అణువుగా ఉన్నచోట చేపల పెంపకం, కూరగాయల సాగు, బంతిపూల సాగు, బాంబు, మునగ సాగు, మేకల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, గిరిజన మహిళలతో ఇప్పపువ్వు లడ్డు బర్ఫీ, కరక్కాయ పౌడర్ వంటివి తయారు చేసుకొని మార్కెటింగ్ చేసుకొని జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. కొన్ని గిరిజన గ్రామాలలో ఔషధ గుణానికి సంబంధించిన వట్టివేరు, అశ్వగంధ ఇతర ఔషధ మొక్కలు పెంపకానికి గరిమెళ్ళపాడులోని హార్టికల్చర్ ఫామ్ అనువుగా ఉందని అన్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ మాట్లాడుతూ మారుమూల ప్రాంత గిరిజనుల అభివృద్ధి కోసమే ఐటిడిఏ కృషి చేస్తుందని అన్నారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు బయట ప్రపంచానికి తెలియడానికి ఐటిడిఏ ప్రాంగణంలో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయడం జరిగిందని, 9 నెలల్లోనే మ్యూజియంకు మంచి ఆదరణ లభించిందన్నారు. గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం బలోపేతం కావడానికి ప్రైమరీ నుంచి విద్యార్థులకు ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ ద్వారా విద్యార్థులలో చాలావరకు మార్పులు వచ్చి జిపిఎస్ పాఠశాలల్లో అడ్మిషన్ శాతం పెరిగిందని, పదవ తరగతి అయిపోయిన తర్వాత విద్యార్థులు భవిష్యత్తులో వారు జీవించడానికి కెరీర్ గైడెన్స్ ద్వారా వివిధ అధికారులతో అవగాహన కల్పించి వారు అనుకున్నది సాధించే వరకు పట్టుదల పెంచుకునేలా చేస్తున్నామని, కాంపిటేటివ్ పరీక్షలకు ప్రతి పాఠశాలలో ఐఐటి ఎనఐటి ఎంబిబిఎస్ కోర్సులకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచుతున్నామని, గురుకుల పాఠశాలల్లో చదివి ఇతర రాష్ట్రాలలో పై చదువులు చదువుతున్న విద్యార్థులకు దాదాపు 30 మందికి ల్యాప్టాప్‌లు అందించడం జరిగిందని, గిరిజన మహిళలకు ఉపాధి పొందే విధంగా ఎంఎస్ఎంఈ యూనిట్ ద్వారా ఆర్థిక సహాయం కల్పించి యూనిట్‌ని సక్రమంగా నడుపుకునేలా చూస్తున్నామని, ఇక్కడ గిరిజన మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లు, వారు తయారు చేసే నాప్కిన్లు, మన్ కీ బాత్‌లో దేశ ప్రధానమంత్రి మోడీ ప్రశంసించారని, నిరుద్యోగులకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కింద ఐటిడిఏ ప్రాంగణంలోని వైటిసిలో వివిధ రకాల శిక్షణలో అందించే వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, గిరిజన రైతుల వ్యవసాయానికి ఇబ్బంది కలగకుండా కరెంటు బోరు మోటారు సౌకర్యం కల్పిస్తున్నామని, పోడు వ్యవసాయం చేసుకుంటున్నా రైతులకు పోడు పట్టాలు అందిస్తున్నామని అన్నారు. మారుమూల ప్రాంత గిరిజనులలో ఎక్కువ శాతం విద్య వైద్యం ఇతర మౌలిక వసతుల పైన శ్రద్ధ తీసుకుంటే తప్పనిసరిగా గిరిజనులు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తారని ఆయన అన్నారు. అనంతరం ఇన్ఫోసిస్, బోస్, సింగరేణి, ఐడిఓ, యుఎస్టీ గ్లోబల్, హోప్ పర్ స్పందన, సిస్కో, మెరిటేటివ్, దేవకి ఫౌండేషన్ వివిధ కార్పొరేట్ సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొని సిఎస్ఆర్ రంగంలో తమ అనుభవాలు అభిప్రాయాలను పంచుకొని, ముఖ్యంగా సమాజాభివృద్ధి, గిరిజన సంక్షేమం, స్థిరమైన అభివృద్ధి అంశాలపై సారవంతమైన చర్చలు జరిపి గిరిజనుల అభివృద్ధి కోసం త్వరలోనే ప్రణాళికల రూపొందించి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. జిల్లాలోని సామాజిక అభివృద్ధికి తోడ్పడేందుకు ముందుకు వచ్చిన సిఎస్ఆర్ లైసెన్సీ యూనియన్ రెడ్డి, వంశీ ముత్యపు రెడ్డి, ఎగ్జిబిటర్ డైరెక్టర్ సుమంత్ వల్లాల, బృందం సభ్యులను ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని ఆయన అన్నారు. గిరిజన గ్రామాలలో ఎన్జీవోస్ ద్వారా సేవలందిస్తున్న ప్రతినిధులకు అవార్డులు అందజేశారు. అనంతరం గిరిజన విద్యార్థినిల కోయ డాన్స్, బంజారా డాన్స్, శ్రీ సీతారామచంద్రస్వామి నృత్య రూపకం, ఇతర కళా ప్రదర్శనలను బృందం సభ్యులు తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. డిఆర్‌డిఏ, గిరిజన మహిళలు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాళ్లను వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్,డిఆర్డిఏ పిడి విద్యా చందన, సిపిఓ సంజీవరావు, ఏవో సున్నం రాంబాబు, హెచఎన్టిసి ఉదయ్ కుమార్, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, ఏపీవో పవర్ వేణు, డిఆర్డిఏ ఏపిఎం ప్రసాద్, ఏపీఎం త్రిగుణ, జేడీఎం హరికృష్ణ, జిపిఈఓ శ్రీనివాస్ ఐటీడీఏ, డిఆర్డిఏ, ఐకెపి, ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వేల్పూర్‌లో అక్రమ ఇసుక నిల్వల

# బహిరంగ వేలం

**ప్రభుత్వ ఖాతాకు ఆదాయం.. వేలం పాటలో**

**ఇసుక నిల్వలను దక్కించుకున్న ఆరే రాజేందర్**



**ఆర్మూర్, జనవరి 27 ( నినాదం)**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామం లో అక్రమంగా ఇసుక నిల్వల గత కొద్ది రోజుల క్రితం రెవెన్యూ అధికారులు 77 ట్రిప్పుల ఇసుక నిల్వలను సీజ్ చేశారు. అట్టి అక్రమ ఇసుక నిల్వలను మంగళ వారం రోజున వేల్పూర్ మండల తాసిల్దార్, ఆర్.ఐ.లు, బహిరంగ వేలం నిర్వహించారు. వేల్పూర్ తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ప్రక్రియను పారదర్శకంగా వేలంపాటలో ఇసుక నిల్వలను వేలం వేయడం జరిగిందని వేల్పూర్ తాసిల్దార్ పేర్కొన్నారు. గత కొంతకాలంగా వెంకటాపురం గ్రామంలోని వాగు నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలించి, గ్రామ శివారులో నిల్వ చేశారు. దీనిపై సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు గతంలోనే దాడులు నిర్వహించి రెండు ప్రాంతాల్లో ఉన్న మొత్తం 77 ట్రాక్టర్ల (25 + 52 డంపులు) ఇసుకను సీజ్ చేశారు.ఈ వేలంలో పాల్గొనేందుకు సుమారు 8 మంది ముందుకు వచ్చారు. నిబంధనల ప్రకారం ఒక్కొక్కరు రూ. 10,000/- చొప్పున ధరావత్తు (డిపాజిట్) చెల్లించి వేలంలో పాల్గొన్నారు. ప్రభుత్వం ఒక ట్రాక్టర్ ఇసుకకు కనిష్ట ధరను రూ. 900/- గా నిర్ణయించగా, బిడ్డర్లు పోటీపడి పాట పాడారు. పోటాపోటీగా సాగిన ఈ వేలంలో కుకునూర్ గ్రామానికి చెందిన ఆరె రాజేందర్అత్యధిక ధర పాడి ఇసుక నిల్వలను దక్కించుకున్నారు. వేలం ద్వారా వచ్చిన ఆదాయాన్ని పూర్తిగా ప్రభుత్వ ఖాతాలో జమ చేయనున్నట్లు వేల్పూర్ తాసిల్దార్ తో పాటు రెవెన్యూ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా వేల్పూర్ తహసీల్దార్ మాట్లాడుతూ.. మండలంలో అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. "ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలించినా లేదా నిల్వ చేసినా ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి భారీ జరిమానాలు విధిస్తాం" అని వేల్పూర్ మండల రెవెన్యూ అధికారులు హెచ్చరిస్తూ పేర్కొన్నారు. ఈ వేలం పాటలో రెవెన్యూ అధికారులు,వేలంపాట దారులు, తదితరులు, పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ సిబ్బందికి సర్పంచ్ మర్రి సంధ్య నూతన వస్త్రాలు అందజేత

**అశ్వాపురం, జనవరి 27 (నినాదం):**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు మొండికుంట గ్రామంలోని గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ మర్రి సంధ్య చేతుల మీదుగా నూతన వస్త్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీ సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లమల్ల శివారెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## 29న కేర్ కళాశాలలో జాబ్ మేళా

**నిజామాబాద్ ప్రతినిధి,**

**జనవరి 27 (నినాదం)**

ఈ నెల 29న కేర్ డిగ్రీ కళాశాలలో వరుణ్ మోటార్స్, మెడ్ ప్లస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఉదయం 10 గంటల నుంచి కేర్ డిగ్రీ కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. జాబ్ మేళాలో పాల్గొనే విద్యార్థులు రెస్యూమ్, స్టడీ సర్టిఫికెట్ల జిరాక్స్ లను వెంట తీసుకురావాలన్నారు. ఈ ఉద్యోగ మేళాలో టాస్క్ మేనేజర్ రఘుతేజ పాల్గొంటారన్నారు.

### టీయూడబ్ల్యూజే

# పోరాట ఫలితమే జీవో సవరణ

**అక్రిడిటేషన్ల సవరణ జీవోపై సవరణ హర్షనీయం**

**టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర రావు**

**నాగర్ కర్నూల్ ప్రతినిధి**

**జనవరి 27 (నినాదం)**





టీయూడబ్ల్యూజే హెచ్ 143, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంఘాల పోరాట ఫలితమే జీవో 252 సవరణ అని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర రావు, జిల్లా కార్యదర్శి రాజేష్ గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా సంఘం జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్, ప్రధాన కార్యదర్శి సత్యం లు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ జీవో నెంబర్ 103 పై వారు మాట్లాడుతూ గతంలో తీసుకువచ్చిన 252 జీవో పై టి యు డబ్ల్యూ జే చేసిన పోరాట ఫలితంగా జర్నలిస్టు సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవరణ జీవో తేవడం, అందులో ప్రధానంగా అందరి జర్నలిస్టుల మాదిరిగానే డెస్క్ జర్నలిస్ట్ సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీచేస్తామని జీవోలో స్పష్టం చేయడం అభినందనీయమన్నారు. జనాభా కు అనుగుణంగా మండలాలకు అదనపు కార్డులు ఇస్తామని పేర్కొనడంతోపాటు కల్చరల్, స్పోర్ట్స్, సినిమా జర్నలిస్టులకు సైతం ప్రత్యేకంగా కార్డులు జారీ చేస్తానని ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. జీవో మారడం టియుడబ్ల్యూజే సాధించిన విజయంగా వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో వచ్చిన 239 జీవో ప్రకారం వచ్చినన్ని అక్రిడేషన్ కార్డులు ఈ సవరణ జీవో అనంతరం కూడా ఆ స్థాయిలో రావడం లేదన్నది బాధాకరమన్నారు. కార్డుల సంఖ్య భారీగా తగ్గనున్న నేపథ్యంలో ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేసి 239 జీవో ప్రకారం జారీ అయిన కార్డుల సంఖ్యనే వర్తింప చేయాలని కోరారు. కేబుల్ చానల్స్, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు మరోసారి నష్టం జరిగే విధంగా ఈ జీవో ఉంది అని వారన్నారు. గతంలో ఇచ్చిన విధంగా కేబుల్ ఛానల్ లకు కార్డులు ఐ అండ్ పి ఆర్ ద్వారా జారీ చేయాలని డిమాండ్ చేశారు.

# మేడారం.. ఓ మహా జనజాతర !

సంపాదకీయం

తెలంగాణలో జాతరలకు ప్రత్యేక స్థానం ఉంది. చిన్నాచితకా జాతర్లను ప్రతీ గ్రామంలోనూ..ఆయా ప్రాంతాల్లోనూ చూస్తుంటాం. జాతరలో అనేక రకాల దేవతలను స్మరించుకుంటుంటారు. ఒక్కో జాతర ఒక్కో లక్ష్యంగా సాగుతుంది. స్థానిక దేవతులకు మొక్కులు చెల్లించుకునే జాతరలు ఈ ప్రాంతంలో కోకొల్లు. కొమురవెల్లి, కొత్తకొండ.. కొండపోచమ్మ...ఇలా అనేక జాతరలు ప్రసిద్ధి చెందాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అనేక జాతరలు సాగుతుంటాయి. అయితే ఇవన్నీ ఒక ఎత్తయితే..మేడారం జాతర మరో ఎత్తు. కేవలం గిరిజన సంప్రదాయాలకే పరిమతమైన ఈ జాతర ఇప్పుడు సర్వజనావళి ఆమోదంగా మారింది. ఇక్కడి సమ్మక్క-సారలమ్మకు మొక్కులు చెల్లించుకోవడం కోసం గిరిజనేతులరే ఎక్కువగా వస్తున్నారు. గద్దెలను దర్శించుకోవడం, బంగారం సమర్పించుకోవడం..మొక్కులు చెల్లించుకోవడం వంటివన్నీ గిరిజన సంప్రదాయంలో సాగినా...అందరినీ ఆకట్టుకునే, ఆకర్శించే జారతగా మేడారం మారింది. అలాగే జాతర నాలుగు రోజులు కోట్ల రూపాయల వ్యాపారం కూడా సాగుతుంది. సామాన్య వ్యాపారులకు ఇక్కడ బతుకు సాగుతుంది. మొత్తంగా మేడారం... జనజాతరకు రంగం సిద్దం అయ్యింది. రెండేళ్ల కోమారు జరిగే జాతర కోసం ప్రజలు కళ్లల్లో వత్తులు వేసుకుని చూస్తుంటారు. అమ్మవార్లను దర్శించుకోవడం ఆయనవాయితీగా పెట్టుకున్నవారికి మేడారం జాతర ఓ మహాపండగ. కుటుంబాలతో కలసి అమ్మవారి గద్దెలను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకోవడం..తృప్తిగా ఇంటికి రావడంతో మనసు పులకించి పోతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఓ మారుమూల గ్రామం మేడారం ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా తలెత్తుకుని చూసేలా సిద్దం అయ్యింది. నిజానికి మేడారం పేరులోనే ఒక మహత్తు ఉందేమో అనిపిస్తుంది. ఎందుకంటే ఈ పేరు చెప్పగానే గిరిజనులు సహా, ఇక్కడికి వచ్చే భక్తులు పులకించి పోతారు. కొత్త చైతన్యం కానవస్తుంది. అమ్మవారిని దర్శించుకోగానే సరికొత్త జీవితంలోకి అడుగు పెడుతుంటారు. అంతా అమ్మదయ అన్న ధీమాతో జీవనాయనం సాగిస్తుంటారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతర నిర్వహణ జిల్లా పాలనా యంత్రాంగానికి ఒక పెద్ద సవాల్ లాంటిదే. అయితే వారు కూడా అలవోకగా ఈ జారతను నిర్వహిస్తుంటారు. అందుకు అమ్మదయ కూడా కారణం కావచ్చు. దాదాపు కోటి మందికి పైగా గిరిజనులు, గిరిజనేతరులు హాజరయ్యే ఈ జాతర గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలను ఇప్పటికీ పాటిస్తూ ప్రత్యేకంగా నిలిచింది. ఒక అటవీ కుగ్రామంలో మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉన్న ప్రాంతంలో జరిగే ఈ జాతరను గిరిజన కుంభమేళాగా అభివర్ణిస్తారు. ఈ జాతరకు హాజరయ్యే భక్తజన కోటి ఏయేటికాయేడు పెరుగుతందే తప్ప తగ్గడం లేదు. కేవలం ఆ తల్లుల దర్శనం చేసుకుంటే చాలు తమ కష్టాలు మాయం అవుతాయన్న భరోసాతో భక్తులు వస్తుంటారు.అందుకే ఏటేటా భక్తుల రాక పెరుగుతోంది. ఎంతోమంది ఎడ్ల బండ్లలో మేడారానికి వచ్చి కనీసం మూడు రోజులు బస చేస్తారు. ఇక్కడే వంటావార్పు చేసుకుని తమ జీవితం ధన్యమయ్యిందని భావిస్తారు. మతాలు, దేశాలు, పద్ధతులు వేరైనా సరే జాతరలు సహజంగా జరిగేవే. కానీ, ఏ జాతరకూ లేని ప్రత్యేకతలు, ఏ జాతరలోనూ కనిపించని విశిష్టతలు మేడారంలో కనిపిస్తాయి. గలగల పారే సంపంగివాగులో పుణ్యస్నానాలు చేసే కుంభమేళా లాంటి దృశ్యాలు ఇక్కడా కనిపిస్తాయి. గణగణ మోగే గంటలు హిందూ దేవాలయాల వాతావరణాన్ని ప్రతిధ్వనిస్తాయి. కొండకోనల మధ్య జనసందోహం శబరిమలను తలపిస్తుంది. తలనీలాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించే మరో తిరుమల ప్రత్యక్ష మవుతుంది. ఈ జాతర కేవలం కోయల సంప్రదాయాలను గౌరవించడం, గుర్తించడం వరకు మాత్రమే పరిమితం కాదు. నమ్మిన జనం కోసం ప్రాణమైనా ఇవ్వాలనే ఓ సందేశం కూడా అంతర్లీనంగా ఉంటుంది. యుద్ధంలో గెలిచిన కాకతీయులు సామ్రాజ్యాన్ని విస్తరించుకుని చక్రవర్తులయ్యారు. పోరాటం చేసిన మేడరాజులు మాత్రం దేవుళ్లు అయ్యారు. అయితే ఇక్కడికి వచ్చే వారెవ్వరూ గత చరిత్రలోకి వెళ్లరు. అమమవార్లపై ఉన్న నమ్మకంతో మొక్కులు చెల్లించుకుంటారు. మళ్లీమళ్లీ వస్తామని మొక్కుకుంటారు. మేడారం మహా జాతరకు అందుకే భక్తులు పోటెత్తుతారు. సమ్మక్క సారలమ్మ దర్శనం కోసం లక్షలాదిగా తరలివస్తుంటారు. వరాలిచ్చే దేవతలుగా వెలుగొందుతున్న తల్లులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర పరిసరాలు కిక్కిరిసిపోయిన, దర్శనం అవుతుందా కాదా అన్న సందేహం లేకుండా ముందుకు సాగుతుంటారు. మేడారం-పస్రా, మేడారం-తాడ్వాయి రహదారుల వెంట చెట్లకింద భక్తులు విడిది చేయడం ఆనవాయితీ. ప్రకృతి ఒడిలో వంటలు చేసుకొని విందుభోజనాలు చేస్తూ ఇళ్లకు తిరుగు ప్రయాణమవుతుంటారు. గుడిలో దేవుడు..పూజారి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పొర్లు దండాలు వంటివన్నీ ఏవీ లేని ఈ జాతర తెలంగాణ జాతరల్లో ప్రత్యేకంగా నిలిచిపోతుంది. కోటానుకోట్ల మందికి ఆర్థ్య దైవంగా సమ్మకక్క-సారలమల్మ జాతర నాలుగు రోజులు రంజుగా సాగనుంది.

## భారత ఎన్నికల్లో
# పెరుగుతున్న ఆర్థిక అసమానతలు!

### ప్రజాస్వామ్యానికి సవాలు

**భారతదేశంలో ఎన్నికలు ఎప్పుడూ అత్యంత ఉత్సాహభరితంగా, పోటీతత్వంతో కూడుకున్నవే, కానీ ఇటీవలి కాలంలో వెలువడిన ఆర్థిక గణాంకాలు ఈ రాజకీయ క్రీడా క్షేత్రం క్రమక్రమంగా అసమానంగా మారుతోందనే చేదు నిజాన్ని వెల్లడిస్తున్నాయి. భారత ఎన్నికల సంఘానికి సమర్పించిన పత్రాలను పరిశీలిస్తే, గత దశాబ్ద కాలంలో ప్రధాన రాజకీయ పార్టీలైన భారతీయ జనతా పార్టీ (బిజెపి) మరియు కాంగ్రెస్ మధ్య ఎన్నికల ఖర్చులో విపరీతమైన వ్యత్యాసం పెరిగినట్లు స్పష్టమవుతోంది. ఈ మార్పు కేవలం అంకెలకే పరిమితం కాకుండా, భవిష్యత్తులో దేశ ఎన్నికల పోటీ స్వభావాన్ని ఏ విధంగా మార్చబోతుందనే తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఒకప్పుడు ఈ రెండు పార్టీల మధ్య వ్యయాల విషయంలో కొంతమేర సమతుల్యత ఉండేది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో సాధారణ ఎన్నికలు జరిగిన సమయంలో, బిజెపి తన ఎన్నికల సంబంధిత వ్యయం సు మారు 925 కోట్ల రూపాయ లుగా నివేదించగా, కాంగ్రెస్ సుమారు 582 కోట్ల రూపాయ లను ఖర్చు చేసింది. ఆ సమయం లో ఉన్న ఈ వ్యత్యాసం కొంత పోల్చదగిన పరిధిలోనే ఉండేది.**




ఐదేళ్ల తర్వాత, 2019-20 ఎన్నికల చక్రంలో బిజెపి ఖర్చు 1,352 కోట్ల రూపాయలకు పెరిగినప్పటికీ, కాంగ్రెస్ కూడా 864 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేయగలిగింది. అప్పుడు కూడా వ్యత్యాసం ఉన్నప్పటికీ, అది ప్రజాస్వామ్య పోటీని దెబ్బతీసేంత భారీగా కనిపించలేదు.అయితే, 2024-25 నాటికి ఈ పరిస్థితి ఊహించని విధంగా మారిపోయింది. ఎన్నికల సంఘం గణాంకాల ప్రకారం, బిజెపి తన ఎన్నికలు మరియు సాధారణ ప్రచారం కోసం సుమారు 3,355 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. దీనికి విరుద్ధంగా, కాంగ్రెస్ పార్టీ నివేదించిన ఖర్చు కేవలం 896 కోట్ల రూపాయలుగానే ఉంది. అంటే, అధికార పార్టీ తన ప్రధాన జాతీయ ప్రత్యర్థి కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ నిధులను ఖర్చు చేసింది. భారత ఎన్నికల చరిత్రలో ఇలాంటి భారీ వ్యత్యాసం గతంలో ఎన్నడూ చూడలేదు. ఈ మార్పు కేవలం సంఖ్యలకే పరిమితం కాకుండా, ఆధునిక ఎన్నికల ప్రచార నిర్వహణ తీరును కూడా మార్చివేస్తోంది.నేటి కాలంలో ఎన్నికల ప్రచారం అంటే కేవలం బహిరంగ సభలు, రోడ్ షోలకు పరిమితం కావడం లేదు. ఇది నిరంతరాయంగా సాగే ఒక భారీ కార్యకలాపంగా మారింది. ఇందులో ఎలక్ట్రానిక్ మీడియా విస్తృతి, భారీ ప్రకటనలు, నిరంతరాయ ప్రయాణాలు, క్షేత్రస్థాయి సమీకరణలు మరియు అత్యంత వేగంగా స్పందించే కమ్యూనికేషన్ బృందాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఇటువంటి అత్యున్నత స్థాయి వ్యవస్థలను నడపడానికి భారీ ఆర్థిక సామర్థ్యం మరియు స్థిరమైన నిధుల ప్రవాహం అవసరం, కేవలం అప్పుడప్పుడు చేసే నిధుల సేకరణతో ఇది సాధ్యపడదు.డబ్బు ఒక్కటే ఎన్నికల ఫలితాలను శాసించదని కొందరు వాదించవచ్చు, గతంలో కొన్ని రాష్ట్ర ఎన్నికల్లో భారీగా నిధులు ఉన్న పార్టీలు ఓడిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఓటర్లను ఎప్పుడూ డబ్బుతో కొనలేకపోవచ్చు, కానీ ఆర్థిక శక్తి అనేది ఓటింగ్ ప్రారంభం కాకముందే ఎన్నికల వాతావరణాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది ఏ పార్టీ మీడియాలో ఎక్కువగా కనిపిస్తుంది, ఎవరి సందేశం ప్రజల్లోకి బలంగా వెళ్తుంది, మరియు చిన్న పొరపాట్లు జరిగినప్పుడు కూడా నష్టం జరగకుండా ఏ పార్టీ తట్టుకోగలదు అనే విషయాలను నిర్ణయిస్తుంది. డబ్బు విజయాన్ని ఖాయం చేయకపోవచ్చు కానీ, అది ఓటమి నుంచి కోలుకునే అవకాశాలను ఖచ్చితంగా పెంచుతుంది.ప్రస్తుతం తలెత్తుతున్న ప్రధాన ఆందోళన ఏమిటంటే, ఈ ఆర్థిక అసమానతలు వ్యవస్థాగతంగా మారిపోతున్నాయా అనేది. ఒక పార్టీ దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో ప్రచారం చేయగలిగి, మరో పార్టీ తన వనరులను పొదుపుగా వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడితే, ఆ ఎన్నికలు సిద్ధాంతాల మధ్య పోరాటం కంటే కేవలం "శబ్దం" చేసే పోటీగా మారుతాయి. ఇది దీర్ఘకాలంలో రాజకీయ పోటీని దెబ్బతీస్తుంది, సిద్ధాంత స్పష్టత కంటే పార్టీ యొక్క ఆర్థిక బలం మరియు సంస్థాగత సంపదకు ప్రాముఖ్యత పెరుగుతుంది. దీనివల్ల చిన్న పార్టీలు మరియు ఆర్థికంగా బలహీనంగా ఉన్న వర్గాలు జాతీయ రాజకీయాల్లో తమ ఉనికిని కాపాడుకోవడం కష్టతరమవుతుంది.రాజకీయ నిధుల సేకరణలో ఉన్న నియంత్రణల సడలింపు గురించి




కూడా మేధావులు చర్చలు జరుపుతున్నారు. కేవలం పారదర్శకత మాత్రమే ప్రజాస్వామ్యాన్ని కాపాడలేదని, ఈ నిర్మాణాత్మక అసమానతలు దేశ ప్రజాస్వామ్య పునాదులనే కదిలించే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. వనరుల లభ్యతలో ఇంత భారీ వ్యత్యాసం ఉన్నప్పుడు, పార్టీల మధ్య అంతర్గత పునరుద్ధరణ (తీవఅవఖుశ్రీ) జరగడం కూడా కష్టమవుతుంది, ఎందుకంటే కొత్త ఆలోచనలున్న నాయకులకు కూడా తమ గొంతు వినిపించడానికి భారీ ఆర్థిక వనరులు అవసరమవుతున్నాయి. ఇది చివరికి రాజకీయాల్లో ధనిక మరియు శక్తివంతమైన వర్గాల పెత్తనాన్ని పెంచి, సామాన్యుడి ప్రాతినిధ్యాన్ని తగ్గించే అవకాశముంది.భారత ప్రజాస్వామ్యం ఇప్పటికీ క్రియాశీలంగా ఉన్నప్పటికీ, పోటీదారుల మధ్య ఉన్న ఈ సామర్థ్యపు వ్యత్యాసం ఆందోళన కలిగిస్తోంది. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో ఓటర్లకు నిజమైన ప్రత్యామ్నాయ ఎంపికలు లేకుండా పోయే ప్రమాదం ఉంది. అంతిమంగా, ఎన్నికలు అనేవి అభ్యర్థుల యొక్క విశ్వసనీయత, నాయకత్వం మరియు ప్రజా నమ్మకంపై ఆధారపడి గెలవాలి తప్ప, కేవలం ప్రత్యర్థుల కంటే ఎక్కువ ఖర్చు చేసే సామర్థ్యం మీద కాకూడదు. ఆర్థిక శక్తి మరీ పెత్తనం చెలాయిస్తే, ప్రజాస్వామ్య క్షేత్రం అందరికీ తెరిచి ఉన్నట్లు అనిపించినా, దాని సమతుల్యత మాత్రం నెమ్మదిగా ఒకవైపే మొగ్గు చూపుతూ పోతుంది.

**-వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863**

# గోలివాడ...కదిలిన ఊరూవాడ

- మినీ మేడారంలా వనదేవతల జాతర
- రూ కోటి 15 లక్షల నిధులతో గద్దెలఅభివృద్ధి
- భక్తుల సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత
- విస్తృత ఏర్పాట్లు,కనిపించని లోటుపాట్లు
- నేటినుండి మూడురోజులపాటు భక్తుల రాక
- శభాష్ అనిపించేలా ఛైర్మన్ శంకర్ రెడ్డి చొరవ
- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారంతో సరికొత్త శోభ



***రామగుండం, జనవరి 27 (నినాదం): గోలివాడలో నిర్వహించనున్న సమ్మక్కసారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రతీ ఏటా వేలాదిగా భక్తులు తరలివచ్చే ఈ మహాజాతరకు ఈసారి మరింత వైభవంగా ఏర్పాట్లు చేశారు.జాతర నిర్వహణకు సంబంధించి ఛైర్మన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఏవో రాజ్ కుమార్ పర్యవేక్షణలో పటిష్టమైన ప్రణాళికతో ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, రోడ్లు, దర్శన సౌకర్యాలు వంటి అన్ని మౌలిక వసతులను సమకూర్చారు...***

ప్రత్యేకంగా రూ కోటి 15 లక్షల వ్యయంతో సమ్మక్కసారలమ్మ ఆలయ పరిసరాల్లో చేపట్టిన పునర్నిర్మాణ పనులు అద్భుత ఘట్టాన్ని ఆవిష్కరిం చాయి. ఆలయ ప్రాంగణం విస్తరణ, భక్తుల రాకపోకలకు అనువుగా రోడ్ల అభివృద్ధి, శాశ్వత సౌకర్యాల కల్పన వంటి పనులు విజయవంతంగా పూర్తి చేశారు.జాతరకు వచ్చే భక్తులు ప్రశాంతంగా అమ్మవార్లను దర్శించుకునేలా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు, సంప్రదాయబద్ధంగా పూజలు, కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఛైర్మన్ శంకర్ రెడ్డి భక్తి భవ్యత,గ్రామ అభివృద్ధిపై బాధ్యత చూపరులచే శభాష్ అనిపిస్తున్నాయి. ఈసారి గోలివాడ జాతర సౌకర్యాల సమ్మేళనంగా నిలవనుందని గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మౌలిక వసతులు భక్తులకోసం**

**ప్రత్యేక చర్యలు...**

తాగునీటి కోసం ప్రత్యేక వాటర్ ట్యాంకులు, పైప్‌లైన్ ఏర్పాట్లు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం అదనపు లైటింగ్ హంగులు.ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బంది.భక్తుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్లు, దారి మార్గాల అభివృద్ధి.వృద్ధులు, మహిళలు, పిల్లలకు అనుకూలంగా ప్రత్యేక దర్శన ఏర్పాట్లు.

**ఆలయ పునర్నిర్మాణ పనులు...**

ఆకర్షణగా నిలిచిన అభివృద్ధికోటి 15 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సమ్మక్కసారలమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులు ఈ జాతరలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఆలయ ప్రాంగణం విస్తరణ, గర్భగుడి పరిసరాల అభివృద్ధి, భక్తుల కోసం శాశ్వత సౌకర్యాల ఏర్పాటు చేయడం జరిగింది.

**భద్రత క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి...**

జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, జన సమూహ నిర్వహణకు పోలీస్ లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**గ్రామస్థుల సహకారం....**

గ్రామస్తులు స్వచ్ఛందంగా జాతర ఏర్పాట్లలో వాలంటీర్లుగా పాల్గొంటూ, భక్తులకు సహాయం అందిస్తున్నారు. సమ్మక్కసారలమ్మల ఆశీస్సులతో జాతర విజయవంతం కావాలని గ్రామమంతా భక్తి వాతావరణంతో నిండిపోయింది.ఈసారి గోలివాడ సమ్మక్కసారలమ్మ జాతర ఆధ్యాత్మిక వైభవం, అభివృద్ధి, ప్రజా సేవకు నిలువెత్తు నిదర్శనంగా నిలవనుంది.








ఆలయ చైర్మన్ శంకర్ రెడ్డి

## బాల గేయ సాహిత్య ఆద్యులు
# గిడుగు సీతాపతి

**జనవరి 28గిడుగు వెంకట సీతాపతి జయంతి**




బాల సాహిత్య రచయితల్లో ప్రథముడిగా, ప్రముఖుడిగా భావిం చ బడతారు గిడుగు వెంకట సీతాపతి.1800 సంవత్సరానికి పూర్వం బాల సాహిత్యమనేది ఎక్కువగా కనిపించేది కాదు. ఉన్నా అది లిఖితం కానిదే. జానపద సాహిత్యంలో అంతర్భాగమై ఉండేది. 1819లో పిల్లల కోసం విక్రమార్కుని కథలు పుస్తకం అచ్చయ్యింది. ఆనాటి నుంచి బాలసాహిత్యం ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన సాహిత్యంగా వచ్చింది. 20వ శతాబ్ది ప్రారంభంలో అధునిక తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రి యలు ఆంగ్ల భాషా సాహిత్య ప్రభావ కారణంగా పరిణమించినట్లే బాలసాహిత్య ప్రక్రియ కూడా ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల వచ్చింది. పిల్లలు చదివి అర్థం చేసుకో గల సాహిత్యం ఈ వికాస దశలోనే వెలువడింది. బాల సాహిత్యంతో గిడుగు వెంకట సీతాపతికి విడదీయ రాని సంబంధం ఉంది.సీతాపతి 1885వ సంవత్సరం జనవరి28 వ తేదీన విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం తెలుగు వ్యావ హారిక భాషోద్యమసారధి అయిన గిడుగు వెంకటరామ మూర్తి దంప తులకు జన్మించారు. మద్రాసు క్రైస్తవ కళాశాలలో చరిత్రలో పట్ట భద్రులై కొంతకాలం పర్లాకిమిడిలో చరిత్ర ఉపన్యాసకులుగా పని చేశారు. వ్యావహారిక భాషోద్యమం లోను, సవర భాషోద్ధరణ లోను తండ్రికి కుడిభుజంగా నిలిచి విశేషా నుభవం గడించారు. రైతుబిడ్డ, స్వర్గసీమ, పల్నాటి యుద్ధం, భక్తిమాల వంటి కొన్ని చలన చిత్రాల్లోను మరియు కొన్ని నాటకా ల్లోను నటించారు. మాగంటి బాపినీడు సంపాదక త్వంలో వెలు వడిన ఆంధ్ర సర్వస్వానికి అనేక వ్యాసాలు రాశారు. తెలుగులో భాషాసమితి ఏర్పడినప్పుడు తెలుగు విజ్ఞాన సర్వస్వానికి ప్రధాన సంపాదకుడిగా నియమితు లయ్యారు. చరిత్ర - రాజనీతి శాస్త్ర సంపుట సంపాదక వర్గంలో ప్రముఖ పాత్ర పోషించారు. సూర్యరాయాం ధ్ర నిఘంటువు చివరి దశలో ఆయన సంపాదకత్వం వహిం చారు. ఆయన రచనల్లో ముఖ్య మైనవి భారతీ శతకం, సరస్వతీ విలాసం, కొద్దిమొర్ర కువలయావళీ నాటిక మొదలైనవి. కేంద్ర సాహిత్య అకాడమీ వారి అభ్యర్థనపై తెలుగు సాహిత్య చరిత్రను ఇంగ్లీషులోకి అనువదించారు. " తెలుగులో చంధోరీతులు' అనే గ్రంథానికి ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి పురస్కా రం లభించింది. ఆయనను ఆంధ్ర విశ్వకళా పరిషత్ కళా ప్రపూర్ణ బిరుదుతో గౌరవించింది. గిడుగు ఇంగ్లీషు రచనల్లోని విశిష్టతను గుర్తించి వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ అకాడమీ డి.లిట్ ప్రదానం చేసింది. సీతాపతి రాసిన రచనలన్నీ ఒక ఎత్తు కాగా, బాలల కోసం సృష్టించిన సాహిత్యం మరొక ఎత్తు. ఈయన చిలకమ్మ పెళ్లి, ఎలుకా - పిల్లి, రైలుబండి, ఈగా-సాలీడు మొదలైన రచనలు 1907-1909 మధ్యకాలంలో 'వివేకవతి' పత్రికలో ప్రచురిత మయ్యాయి. ఆనాడు బాలగేయాలకు అసలు ఆదరణే వుండేది కాదు. రాతలు కాకుండా పిల్లలు మెచ్చేవి చిరకాలం మనసు లో నిలిచే కథలు, కబుర్లు తేలిక భాషలో చెప్పాలనేవారు సీతాపతి. తర్వాత 1940 సంవత్సరంలో సీతాపతి "భారతి' సాహిత్య మాస పత్రికకు సంపాదకులై నప్పుడు బాలలకోసం ఉపయుక్త రచనలు చేయమని కవులకు, రచయితలకు ప్రబోధించారు. అలా ప్రేరేపితులైన, నూతనోత్సాహ భరితులైన కవులు, రచయితలు బాలల కోసం రాసిన గేయాల్ని గేయకథల్ని, చిన్న కథల్ని 1955 సంవత్సరంలో 'బాలా నందం' అనే అనే శీర్షికతో పుస్తకరూ పంలో ముద్రించారు. 1958 సం.లో బాలవినోదం అనే గేయసంపుటాన్ని ప్రచురించారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన బాలసాహిత్య రచనాల యాల్ని నిర్వహించి యువ రచయితలకు శిక్షణ కూడా యిచ్చా రు. ఎందరో, కవులకు రచయిత లకు మార్గ దర్శకులయ్యారు. పల్నాటి యుద్ధం(1947), భక్తి మాల(1941), రైతు బిడ్డ(1939), పంతులమ్మ(1943), మాలపిల్ల (1938) తదితర తెలుగు సినిమా లలో నటించారు. ఆయన ఏప్రిల్ 19, 1969లో హైదరాబాదులో తుది శ్వాస విడిచారు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్,**

## బెండకాయ నీళ్లను అసలు
# ఎలా తయారు చేయాలి
## ఏ సమయంలో తీసుకోవాలి..?

శరీర బరువును తగ్గించుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటా రు. వ్యాయామం చేయడంతో పాటు ఆహార విషయంలో కూడా జాగ్రత్తగా ఉంటారు. అలాగే బరువు తగ్గడానికి ఉపయోగపడే ఇతర ఆహారాలను కూడా తీసుకుంటూ ఉంటారు. బరువు తగ్గడానికి సహాయం చేసే ఇతర ఆహారాల్లో బెండకాయ నీరు కూడా ఒకటి. దీనిని ఓక్రా వాటర్ అని కూడా పిలుస్తారు. మనలో చాలా మంది ఈ పేరు వినే ఉంటారు. అలాగే ఈ నీటిని తీసుకునే వారు కూడా ఉన్నారు. అయితే ఈ నీటిని తీసుకునే విషయంలో కొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బెండకాయ ముక్కలను నానబెట్టడం మొదలు, ఆ నీటిని సరైన మార్గంలో త్రాగడం, అలాగే ఈ నీటిని ఎంత మోతాదులో ఎప్పుడు తీసుకోవాలి అన్న విషయాలపై దృష్టి పెట్టడం కూడా చాలా అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు.

**బరువు, షుగర్ లెవల్స్ తగ్గేందుకు..**

బెండకాయ నీటిని తాగడం వల్ల నిజంగా బరువు తగ్గుతారా.. అలాగే ఈ నీటిని ఎలా తయారు చేసుకోవాలి, ఎంత మోతాదులో తీసుకోవాలి, ఈ నీటిని తీసుకునే సరైన సమయం గురించి నిపుణులు ఏమంటున్నారో.. ఇప్పుడు తెలుసుకుందాం. బరువు తగ్గాలనుకునే వారు బెండకాయ నీటిని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. బరువు తగ్గించే ముఖ్యమైన ఆహారాల్లో బెండకాయ నీరు ఒకటి అని చెప్పవచ్చు. దీనిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఇది ఎంతో సహాయపడుతుంది. బెండకాయలలో కరిగే ఫైబర్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల ఎక్కువ సమయం కడుపు నిండిన భావన కలుగుతుంది. వీటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. దీంతో ఆకలి త్వరగా వేయకుండా ఉంటుంది. తద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

**అల్పాహారానికి 30 నిమిషాల ముందు..**

అలాగే ఈ నీళ్లలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. మెగ్నీషియం, ఫోలేట్, విటమిన్ సి వంటి పోషకాలు కూడా ఉంటాయి. కనుక ఈ నీటిని తీసుకోవడం వల్ల మనం ఆరోగ్యవంతంగా బరువు తగ్గవచ్చు. అంతేకాకుండా ఈ నీటిలో ఫాలీఫినాల్స్ ఉంటాయి. ఇవి నిల్వ చేసిన కొవ్వును సమర్థవంతంగా విచ్చినం చేయడంలో సహాయపడతాయి. ఈ విధంగా బెండకాయ నీరు బరువు తగ్గాలనుకునే వారికి ఎంతో దోహదపతుందని చెప్పవచ్చు. అలాగే చాలా మంది బెండకాయ ముక్కలను రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగుతూ ఉంటారు. అయితే అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ ప్రకారం భోజనానికి ముందు ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల మనం క్యాలరీలను తీసుకోవడం గణనీయంగా తగ్గించవచ్చు. కనుక బెండకాయ నీటిని అల్పాహారానికి 30 నిమిషాల ముందు తీసుకోవడం మంచిది అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**నీళ్లను ఇలా తయారు చేయాలి..**

అల్పాహారానికి అరగంట ముందు ఈ నీటిని తాగడం వల్ల ఆకలి అణచివేయబడుతుంది. అతిగా తినడం తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అంతేకాకుండా భోజనానికి ముందు బెండకాయ నీరు వంటి అధిక ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల 18 శాతం ఎక్కువ బరువు తగ్గుతారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇక ఈ నీటిని సరైన మార్గంలో తయారు చేయడం కూడా అవసరం. ఈ నీటిని తయారు చేసుకోవడానికి గాను ముందుగా ఒక గ్లాస్ నీటిని తీసుకోవాలి. తరువాత 4 లేదా 5 తాజా బెండకాయలను శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కట్ చేసి నీటిలో వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయం పూట ఈ నీటిని బాగా కలిపి అల్పాహారానికి అరగంట ముందు పరగడుపున తాగాలి. ఈ నీటిలో రుచి కోసం నిమ్మరసాన్ని కూడా కలిపి తీసుకోవచ్చు. బెండకాయ నీరు ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ దీనిని ఒక గ్లాస్ కంటే ఎక్కువగా తీసుకోకూడదు. దీనిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది కనుక అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే మూత్రపిండాల్లో రాళ్ల సమస్యతో బాధపడే వారు ఈ నీటిని తీసుకోకపోవడమే మంచిది అని చెప్పవచ్చు. ఈ నీటిలో రాళ్ల తయారీని ప్రోత్సహించే ఆక్సలేట్లు ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు వ్యాయామం, సమతుల్య ఆహారంతో బెండకాయ నీటిని తీసుకోవడం వల్ల గణనీయంగా బరువు తగ్గవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# అద్భుత ఘట్టం... ఆవిష్కృతం



- నేటి నుంచే వనదేవతల మహాజాతర
- మూడు రోజుల పాటు తల్లులకు ప్రత్యేక పూజలు
- భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

## నేడు సారలమ్మ.. రేపు సమ్మక్క గద్దెలపై కొలువు దీరనున్న వనదేవతలు

*మేడారం అడవిలో అద్భుతఘట్టం ఆవిష్కృతం కానుంది. నేటి నుంచి వనదేవతల మహాజాతర ప్రారంభం కాబోతుంది. ప్రపంచ వ్యాప్తంగా మేడారం మహాజాతర కీర్తిని చాటేలా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మూడు రోజుల పాటు జరిగే ఈ మహాజాతరకు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల నుంచి భక్తులు తరలి రాబోతున్నారు. మహా జాతరకు 2నుంచి 3 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని అధికారుల అంచనా వేస్తున్నారు. దీనికి తగ్గట్లుగా ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. లక్షలాది మంది భక్తులు నెల రోజుల ముందు నుంచే గద్దెల వద్ద మొక్కులు చెల్లిస్తున్నారు. ఇప్పటికే 30 లక్షల మందికి పైగా భక్తులు మొక్కులు చెల్లించుకున్నట్లు అధికారులు అంచనా వేశారు. నేటి నుంచి ప్రారంభమయ్యే మహాజాతరకు భద్రత, రద్దీ నియంత్రణ తదితర అంశాలకు ప్రాధాన్యమిచ్చి కట్టుదిట్టమైన ఏర్పాట్లలో ప్రభుత్వం, అధికారులు నిమగ్నమయ్యారు.*

**నయా మేడారం జాతర...**

దక్షిణ భారతదేశ కుంభమేళాగా చెప్పుకునే సమ్మక్క–సారక్క జాతర కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులతో ఇప్పుడు నవ మేడారంగా మారింది. మేడారం జాతర తీరుతెన్నులు 2026 ఏడాదికి ముందు..ఆ తర్వాత అంటూ కోట్లాదిమంది భక్తులు మాట్లాడుకునే స్థాయికి మారింది. సమ్మక్కసారక్క గద్దెల చుట్టూరా భారీ తెల్లని పాలరాయి శిల్పాలు అక్కడికొచ్చిన వారిని ఆకట్టుకుంటున్నాయి. వాటిపై తల్లుల చరిత్ర, కోయ వంశీకుల ఇష్టదైవ జంతువులు, చెట్లు, సంప్రదాయాలు, గొట్టుగోత్రాలు, జీవనశైలి తెలిపే చిహ్నాలు భక్తుల శిలలవైపే కన్ను అర్పకుండా చేస్తున్నాయి. గతంతో పోలిస్తే.. గద్దెల ప్రాంత విస్తరణను మరో మూడంతలు పెంచడమే కాకుండా కోయల సంప్రదాయాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టారు. దీంతో భక్తులు ప్రధాన ద్వారం గుండా గద్దెల ప్రాంతానికి అడుగుపెట్టిన మొదలు మొక్కులు చెల్లించే వరకు మనసులో తల్లుల జపం.. కళ్లరా అక్కడి సంప్రదాయ శిల్ప సౌందర్యాన్ని చూసేలా నవ మేడారం కనిపిస్తోంది.

**నేడు కన్నెపల్లి నుంచి సారలమ్మ...**

నేడు సమ్మక్క బిడ్డ సారలమ్మను కన్నెపల్లి నుంచి పసుపు, కుంకుమలను భరిణె రూపంలో తీసుకొచ్చి మేడారంలోని గద్దెపైకి చేర్చుతారు. మహాజాతరలో తొలిరోజు ప్రధాన పూజారి కాక సారయ్య అమ్మవారిని తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠిస్తారు.

**చిలుకల గుట్ట నుంచి సమ్మక్క...**

రేపు మేడారం మహాజాతర అతి ప్రధానమైన ఘట్టం ఉంటుంది. ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య చిలుకల గుట్ట నుంచి కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్క తల్లిని తీసుకొచ్చి మేడారంలోని గద్దెపై ప్రతిష్ఠిస్తారు. ప్రభుత్వ లాంచనాలతో ఈ కార్యక్రమం జరుగుతుంది. తల్లుల రాకకు గుర్తుగా.. ములుగు జిల్లా ఎస్పీ మూడు రౌండ్లు తుపాకీ పేల్చి సమ్మక్కను వస్తున్నట్లుగా సంకేతాలు పంపిస్తారు. దీంతో మేడారం ప్రాంతమంతా భక్తిభావంతో పులకించిపోతుంది. పూనకాలు.. ఎదురుకోళ్లు జంతుబలులతో మహాఘట్టం ఆవిష్కృతమవుతుంది.

**కొండాయి నుంచి గోవింద రాజులు**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని కొండాయి గ్రామంలో కొలువై ఉన్న సారలమ్మ భర్త గోవిందరాజులను పూజారి దబ్బకట్ల గోవర్ధన్ తీసుకొచ్చి అదే రోజు గద్దెలపైకి చేర్చుతారు.

**పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు**

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని పూనుగొండ్ల గ్రామంలో కొలువైన సమ్మక్క భర్త పగిడిద్దరాజును పూజారి పెనక సునేందర్ తీసుకొచ్చి ప్రతిష్ఠిస్తారు. ఆ వెంటనే పూజలు మొదలవుతాయి.

**మూడు రోజులు మొక్కులు**

నేడు సారలమ్మ, రేపు సమ్మక్క గద్దెలపై కొలువు తీరగా భక్తులు మూడు రోజులపాటు మొక్కులు చెల్లిస్తారు. మొక్కుల తర్వాత దేవతలు వనప్రవేశంతో జాతర ముగుస్తుంది. అయితే జాతర ప్రారంభానికి ముందే భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. దీంతో మేడారం వెళ్లే దారులన్నీ రద్దీగా మారాయి.

**ప్రత్యేక ఏర్పాట్లలో పోలీస్‌శాఖ...**

మహాజాతరకు వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. జాతర ముగిసే వరకు 25 మంది ఐపీఎస్‌ల పర్యవేక్షణలో 13 వేల మంది సిబ్బంది పని చేయనున్నారు. ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ సీపీ, రామగుండం సీపీ పర్యవేక్షణలో గద్దెలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, జాతర కోర్ ఏరియాలో భక్తుల రద్దీ నియంత్రణ విభాగాలు పని చేసేలా కసరత్తు చేశారు. అలాగే జాతరలో పాత నేరస్తుల సంచారం, తప్పిపోయిన వారి గుర్తింపు, దర్శన సందర్భంలో రద్దీ, ట్రాఫిక్ సమస్యలను గుర్తించేలా అధునాతన టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. వీటన్నింటి కోసం 20 డ్రోన్ కెమెరాలు, 450 సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంతో అనుసంధానించి నిఘా ఉంచుతున్నారు.

**మెరుగుపడిన సౌకర్యాలు...వసతులు..**

మేడారం సమ్మక్క సారలమ్మ ప్రాంగణంలో గతంలో ఏకకాలంలో అమ్మవార్ల గద్దెలను 2000 మంది దర్శించుకుంటే ప్రాంగణం రద్దీగా మారేది. కానీ ఇప్పుడు ప్రాంగణం విస్తరణతో ఒకేసారి 8–9 వేల మంది దర్శించుకునే సదుపాయం అందుబాటులోకి వచ్చిందని అధికారులు పేర్కొన్నారు. గతంలో సమ్మక్క–సారలమ్మ గద్దెల పక్కన పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలుండేవి. భక్తులు ఆ ప్రాంగణం లోపల వెనక్కి ముందుకు తిరిగేవారు. పునర్నిర్మాణంతో గద్దెలన్నీ ఒకే వరుసలోకి రావడంతో ఆ సమస్య రాదని చెబుతున్నారు. జాతరలో భక్తుల రద్దీ అనుగుణంగా ప్రైవేటు వాహనాలకు ఊరట్టం గ్రామం వద్ద 33 పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. అలాగే గద్దెలకు సమీపంలోనే ఆర్టీసీ బస్టాండ్, వీఐపీ వావానాలకు పార్కింగ్ సౌకర్యం ఉంటుంది. జాతర తేదీల్లో 3 లక్షల వాహనాలొచ్చినా నిలిపేందుకు సుమారుగా 2 వేల ఎకరాల స్థలాన్ని సిద్ధం చేశారు. గత సంవత్సరం కంటే ఈ సారి 500 బస్సులు పెంచనున్నారు. మహిళలకు ఆధార్ గుర్తింపుతో ఉచిత ప్రయాణ సౌకర్యం కొనసాగుతుంది. మొబైల్ సిగ్నల్ కోసం బీఎస్ఎన్ఎల్ 10 తాత్కాలిక టవర్లను ఏర్పాటు చేసింది. మేడారం మహాజాతరకు చేరుకొనే మార్గంలో 39 చోట్ల రహదారులను అభివృద్ధి చేశారు. అంతేకాదు తాడ్వాయి, పస్రా, బయ్యక్కపేట మార్గాల్లో ఇరుకు రోడ్లను విస్తరించారు. మేడారంలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించారు. జంపన్న వాగు వద్ద ఏర్పాట్లను ఆధునికీకరించారు. మేడారంలోని రెండు 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రాల సామర్థ్యాన్ని పెంచారు. నార్లాపూర్ వద్ద మరో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మించారు. విద్యుత్ కోసం 259 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. జంపన్నవాగుపై నుంచి వెళ్లే లైన్ల కోసం ఎత్తయిన టవర్లను కూడా నిర్మించారు.

**జిల్లాల వారీగా రూట్ మ్యాప్..**

– ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, మెదక్, వరంగల్ ప్రాంతాల వారంతా ములుగు, పస్రా మీదుగా రావాలి.

– ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల వాసులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, తాడ్వాయి మండలం కాల్వపల్లి మీదుగా మేడారం సమీప ఊరట్టం స్థూపం వద్దకు చేరుకోవాలి.

– మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ సహా భద్రాద్రి కొత్తగూడెం నుంచి వచ్చే వారు ఏటూరునాగారం వైపు నుంచి కొండాయి మీదుగా వెళ్లాలి.

– ఇక తిరుగు ప్రయాణంలో వరంగల్ వైపు వెళ్లే వాహనాలు ములుగు మీదుగా కాకుండా బయ్యక్కపేట మీదుగా భూపాలపల్లి వైపు నుంచి మళ్లించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.

**విధుల్లో అన్ని శాఖల అధికారులు....**

మేడారం జాతర కోసం మొత్తం 21 శాఖలకు చెందిన 42,027 మంది సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారు. 2 వేల మంది ఆదివాసీ వలంటీర్లు విధుల్లో ఉంటారు. 27 శాశ్వత, 33 తాత్కాలిక మొబైల్ టవర్స్ ఏర్పాటు చేశారు. 1418 ఎకరాల్లో 42 పార్కింగ్ కేంద్రాలను ఏర్పాట్లు చేశారు. 4 వేల ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగిస్తాయి. 10,441 మంది ఆర్టీసీ సిబ్బంది విధుల్లో ఉంటారు. 5,482 తాగు నీటి పాయింట్లు ఉంటాయి. జంపన్న వాగు వద్ద 119 డ్రెసింగ్ రూమ్స్ 5,700 టాయిలెట్స్ ఏర్పాటు చేయగా... 5,000 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఉంటారు. 196 ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయగా... 911 స్తంబాలు ఉంచారు. 5,192 మెడికల్ సిబ్బంది విధుల్లో ఉంటారు ఇలా అన్ని శాఖల అధికారులు మహాజాతర సందర్భంగా భక్తులకు వివిధ రూపాల్లో సేవలు అందించనున్నారు.



## మార్కెట్

## వాట్సప్ సంభాషణలను
# మెటా చదవగలదు..!

వాట్సప్‌లో గోప్యత విషయంలో అంతర్జాతీయ వాట్సప్ వినియోగదారుల బృందం కొత్త అనుమానాలను లేవనెత్తింది. మెటా వినియోగదారుల ఎండ్–టు–ఎండ్ ఎన్‌క్రిప్షన్ సందేశాలను చదవగలదని పేర్కొంది. యాప్‌లో ఈ ఫీచర్ ఉన్నప్పటికీ మెటా ఉద్యోగులకు ప్రైవేట్ సందేశాలను యాక్సెస్ చేసే అవకాశం ఉంటుందని ఆరోపించింది. వాట్సప్ మాతృ సంస్థ మెటా ఉద్యోగులు తమ ఇంజినీర్ బృందానికి 'టాస్క్' అనే సందేశాన్ని పంపగానే వారు వినియోగదారుల ఐడీ నుంచి సందేశాలు చూసేలా కంపెనీ యాక్సెస్ ఇస్తుందని అంతర్జాతీయ వాట్సప్ వినియోగదారుల బృందం దావాలో పేర్కొంది. వారు యూజర్ల సందేశాలను ఎందుకు చూడాలనుకుంటున్నారనే విషయాలను కూడా మెటా పరిశీలించదని తెలిపింది. ఈ విషయంపై అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో కోర్టులో మెటా కంపెనీపై దావా వేసింది. తమను మోసం చేసినందుకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది. అయితే ఈ వాదనలకు ఎటువంటి ఆధారాలు సమర్పించలేదు. తర్జాతీయ వాట్సప్ వినియోగదారుల బృందం చేస్తున్న ఆరోపణలను మెటా కొట్టిపడేసింది. వాట్సప్‌లో ఎండ్–టు–ఎండ్ ఎన్‌క్రిప్షన్ మెసేజీలు పంపేవారు.. అందుకొనేవారు మాత్రమే సందేశాలను చదవగలరని పేర్కొంది. ఎన్‌క్రిప్షన్ కీలు వినియోగదారుల పరికరాల్లోనే ఉంటాయి కాబట్టి వాటిని డీక్రిప్ట్ చేయడం సాధ్యం కాదని వెల్లడించింది. యూజర్ల గోప్యతను దృష్టిలోపెట్టుకొనే ఎండ్–టు–ఎండ్ ఎన్‌క్రిప్షన్ ఫీచర్‌ను తీసుకువచ్చినట్లు తెలిపింది.



# భారత్-ఈయూ ట్రేడ్ డీల్...

ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక, ఆర్థిక అనిశ్చితులు నెలకొన్న వేళ.. భారత్, ఐరోపా సమాఖ్య మధ్య కుదిరిన కీలక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అంతర్జాతీయ సమాజం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచ జీడీపీలో దాదాపు నాలుగోవంతుకు సమానమైన ఈ 'మదర్ ఆఫ్ ఆల్' డీల్ ముఖ్యంగా అమెరికాకు కంగారు తెప్పిస్తోంది. మరి ఈ ఒప్పందం ఎందుకంత ముఖ్యం..?ట్రంప్ టారిఫ్‌లకు ఇది పగ్గాలేస్తుందా?

**దశాబ్దాల చర్చలు ఫలించి..**

భారత్–ఈయూ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి 2007లోనే చర్చలు మొదలయ్యాయి. అయితే, ఆటోమొబైల్స్, వైన్‌పై దిగుమతి సుంకాలు, ఫార్మాస్యూటికల్స్ వంటి అంశాల్లో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో మధ్యలో నిలిచిపోయిన చర్చలు 2022లో తిరిగి ప్రారంభమయ్యాయి. గతేడాది ప్రపంచ దేశాలపై ట్రంప్ సుంకాల నేపథ్యంలో ఈ ఎఫ్‌టీఏ కోసం వేగంగా అడుగులు పడ్డాయి. ఈ ఒప్పందంతో దాదాపు 90శాతం భారత ఉత్పత్తులకు ఐరోపా మార్కెట్‌లో సుంకాలు ఉండవని సమాచారం. ముఖ్యంగా జౌళి, లెదర్, కెమికల్స్, ఆభరణాల రంగాలకు ఈ డీల్ ఊతమివ్వనుంది. భారత్‌కు ఐరోపా సమాఖ్య అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. 2023–24లో ఈ రెండింటి మధ్య దాదాపు 135 బిలియన్ డాలర్ల వర్తకం జరిగింది. ఈ రెండు పక్షాల మధ్య ఎఫ్‌టీఏ–దాదాపు 200 కోట్ల మందికి ఉమ్మడి మార్కెట్‌ను సృష్టిస్తుంది.

**ట్రంప్ టారిఫ్‌లకు కౌంటర్..**

ఇక, ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న వాణిజ్య ఉద్రిక్తతల సమయంలో భారత్– ఈయూ ట్రేడ్ డీల్‌ను ట్రంప్ టారిఫ్‌లకు వ్యూహాత్మక కౌంటర్‌గా చూడొచ్చని నిపుణులు చెబుతున్నారు. గతేడాది ఆగస్టులో భారత్‌పై ట్రంప్ 25శాతం టారిఫ్‌లు విధించారు. ఇక, రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంగా అదనపు పెనాల్టీలు వేయడంతో సుంకాల మొత్తం 50శాతానికి చేరింది. అటు ఈయూ విషయానికొస్తే.. ఐరోపా దేశాల నుంచి దిగుమతి అయ్యే ఉక్కు, అల్యూమినియంపై 25శాతం టారిఫ్‌లు వేశారు. ఆ తర్వాత ఆ సుంకాలను 15 శాతానికి తగ్గిస్తూ అమెరికా, ఈయూ ఓ ట్రేడ్ ఫ్రేమ్‌వర్క్‌ను ఆమోదించుకున్నాయి. ఇదిలాఉండగా.. ఇటీవల గ్రీన్‌లాండ్ వ్యవహారంలో ఐరోపా సమాఖ్యతో ట్రంప్ సంబంధాలు బెడిసి కొట్టాయి. గ్రీన్‌లాండ్‌కు సహకరించే ఐరోపా దేశాలపై టారిఫ్‌లు విధిస్తానని అమెరికా అధ్యక్షుడు బెదిరించడం గమనార్హం. ఆ సుంకాలపై ట్రంప్ వెనక్కి తగ్గినప్పటికీ.. వాణిజ్య ఉద్రిక్తతలపై ఈయూ భయాలు పూర్తిగా తొలగిపోలేదు. ఈ పరిణామాల వేళ భారత్‌తో ఒప్పందం చేసుకునేందుకు ఐరోపా సమాఖ్య వేగిరపడింది.



**డీల్‌కు తప్పని సవాళ్లు..**

భారత్–ఈయూ మధ్య ఈ ఒప్పందం అధికారికంగా కుదిరినప్పటికీ తక్షణ అమలు మాత్రం సాధ్యం కాదు. ట్రేడ్ డీల్‌కు సంబంధించిన న్యాయపరమైన అంశాలను పరిష్కరించుకునేందుకు దాదాపు ఆరు నెలల సమయం పట్టొచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. అంటే.. డీల్ కుదిరినా.. ఆ మేరకు ఉపశమనం లభించాలంటే ఇంకొంతకాలం ఆగాల్సిందే. మరోవైపు, ఐరోపా దేశాల్లో ఉన్న రెగ్యులేటరీ నిబంధనలు కూడా ఈ ఒప్పందంపై ప్రభావం చూపించనున్నాయి. ఎగుమతులు, దిగుమతులకు సంబంధించి ఈయూ గత కొన్ని దశాబ్దాలుగా కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. ఇక, ఈ ఏడాది జనవరి నుంచి కార్బన్ ట్యాక్స్‌ను తీసుకొచ్చింది. ఈ తరహా పన్ను వసూలుచేయడం ప్రపంచంలో ఇదే తొలిసారి. సిమెంట్, స్టీల్, అల్యూమినియం, ఆయిల్ రిఫైనరీ, పేపర్, గ్లాస్ వంటి ఉత్పత్తుల దిగుమతులపై ఈ పన్ను వర్తించనుంది. ఈయూకు భారత్ ఎగుమతి చేసే ఉత్పత్తుల్లో అత్యధికం అల్యూమినియం, ఇనుము, ఉక్కే కావడం గమనార్హం. ఇక, స్థానిక తయారీని ప్రోత్సహించేందుకు, కార్పొరేట్ సుస్థిరత కోసం కూడా ఈయూ రూల్స్ రూపొందించింది. ఇవన్నీ తాజా ఒప్పందంపై ఏమేరకు ప్రభావం చూపుతాయన్న దానిపై ఇంకా స్పష్టత రావాల్సిఉంది..!

## భారత్-ఈయూ ట్రేడ్ డీల్..
# లాభాల్లో దేశీయ మార్కెట్లు

దేశీయ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న సానుకూల సంకేతాల నడుమ.. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 319 పాయింట్ల లాభంతో 81,857 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 126 పాయింట్ల లాభంతో 25,175 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 91.73గా ఉంది. ఉదయం మార్కెట్ నష్టాల్లో ప్రారంభమైంది. సెన్సెక్స్ 449 పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 116 పాయింట్లు క్షీణించింది. అయితే భారత్–ఈయూ ట్రేడ్ డీల్ సానుకూలతలకు దోహదం చేసింది. మరోవైపు ఆసియా మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. రూపాయి కోలుకోవడం, ముడి చమురు ధరలు తగ్గడం ఉపకరించింది. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 65.12 డాలర్లుగా ఉంది. అలాగే అమెరికా టారిఫ్‌లు తగ్గిస్తుందన్న అంచనాలు మార్కెట్ సెంటిమెంట్‌ను బలోపేతం చేశాయి. దాంతో మన సూచీలు లాభాలబాట పట్టాయి. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, ఎన్‌టీపీసీ షేర్లు లాభపడ్డాయి. ఎంఅండ్‌ఎం, కొటక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, ఎటర్నల్, మారుతీ సుజుకీ స్టాక్స్ నష్టాల్లో ముగిశాయి.

## భారత్-ఈయూ ట్రేడ్ డీల్:
## వైన్, స్పిరిట్‌పై ఎంత తగ్గనుందంటే..?

భారత్–ఐరోపా సమాఖ్యల మధ్య స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం కుదిరినట్లు మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు. ఈ ఒప్పందంతో పలు ఐరోపా ఉత్పత్తులపైనా దిగుమతి సుంకాలు భారీగా దిగిరానున్నాయి. ముఖ్యంగా లగ్జరీ కార్లు, వైన్, స్పిరిట్‌తో పాటు మెడికల్ ఉత్పత్తుల పైనా సుంకాల భారం తగ్గనుంది. ఈ ఒప్పందంపై పూర్తి వివరాలు ఇంకా వెల్లడి కానప్పటికీ.. డీల్ ఖరారైన తర్వాత ఈయూ చేసిన ప్రకటనతో కొన్ని ఉత్పత్తులపై సుంకాల వివరాలు బయటకు వచ్చాయి. ఈ స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం వచ్చే ఏడాది అమల్లోకి రానున్నట్లు ఐరోపా సమాఖ్య తమ ప్రకటనలో వెల్లడించింది. ఇది అమల్లోకి వచ్చిన తొలిరోజే 90శాతం భారత ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను తొలగించనున్నట్లు పేర్కొంది. మిగతా వాటిపై దశలవారీగా సుంకాలను ఎత్తివేస్తామని తెలిపింది. ఇక, భారత్‌లో రానున్న పదేళ్లలో 93శాతం ఐరోపా ఉత్పత్తులకు దశల వారీగా సుంకం తొలగిపోనున్నట్లు చెప్పింది. ఈ ఒప్పందం అమల్లోకి వచ్చిన తొలిరోజు 30 శాతం ఐరోపా ఉత్పత్తులపై భారత్ సుంకాలను ఎత్తివేయనున్నట్లు వెల్లడించింది.

## ఆధార్‌లో మొబైల్ నంబరు అప్‌డేట్ ఎప్పుడైనా.. ఎక్కడైనా..!

భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కొత్త సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆధార్‌కార్డులో మొబైల్ నెంబర్‌ను ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా అప్‌డేట్ చేసుకునే సౌకర్యం కల్పించింది .ఉడాయ్ దే సందర్భంగా తీసుకొచ్చిన ఈ కొత్త సౌకర్యం జనవరి 28 నుంచి అందుబాటులోకి రానున్నట్లు ఉడాయ్ తెలిపింది. దీని ద్వారా ఆధార్ సేవలు మరింత సరళం కానున్నాయని అభిప్రాయపడింది. బ్యాంకింగ్ సేవలు, సబ్సిడీలు, వివిధ ఆన్‌లైన్ ప్రభుత్వ సేవల కోసం ఆధార్‌కు మొబైల్ నంబర్ అనుసంధానించి ఉండటం తప్పనిసరి. దీన్ని అప్‌డేట్ చేసుకునేందుకు ఆధార్ కేంద్రాలకు వెళ్లిన వినియోగదారులు.. గంటలకొద్ది క్యూలైన్‌లో నిల్చొని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ కొత్త సౌలభ్యంతో వాటికి చెక్ పెట్టాలని ఉడాయ్ భావిస్తుంది. దీంతో ఆధార్ వినియోగదారులు తమ మొబైల్ నంబర్‌ను ఎప్పుడైనా.. ఎక్కడి నుంచైనా అప్‌డేట్ చేసుకోగలరు. వృద్ధులు, దివ్యాంగులు, మారుమూల ప్రాంతాల్లోని వారికి ఇది ప్రయోజనం చేకూరనుంది.



## బాధ్యతలు స్వీకరించిన ఏసీపీ చక్రపాణి



**జవహర్ నగర్, జనవరి 27 (నినాదం):** జవహర్ నగర్ డివిజన్ ఏసిపి గా ఎస్. చక్రపాణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మల్కాజ్గిరి ఏసీపీగా పని చేస్తున్న చక్రపాణి ఇటీవలె జవహర్ నగర్ కు బదిలీపై వచ్చారు. ఏసీపీగా మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు చార్జి తీసుకు న్నారు. ఈ సందర్భంగా ఏసీపి చక్రపాణి మాట్లాడుతూ తన పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో శాంతి భద్రతలను కాపా డుతూ ఎల్ల వేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటా నని శాంతి భద్రతల పరిరక్షనే ధ్యేయంగా పనిచేస్తానని తెలి పారు. పోలీసుల ప్రతిష్టను పెంచే సరికొత్త నూతన విధా నాలతో ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొ న్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



**కాప్రా, జనవరి 27 (నినాదం)** : కాప్రా సర్కిల్ పారిశుద్ధ్య కార్మికులకు కార్యాలయ సిబ్బందికి హెల్త్ క్యాంప్ నిర్వ హించారు. హెల్త్ క్యాంప్ లో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ ఇండియన్ క్యాన్సర్ సొసైటీ ఇన్ అసోసియేషన్ విత్ కర్కినోస్ హెల్త్ కేర్ హైద రాబాద్ వారి సౌజ న్యంతో దాదాపు 150 మందికి క్యా న్సర్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిం చడమైనది లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ సౌజన్యంచే కార్మికులకు షుగర్ బిపి థైరాయిడ్, ఆర్థో వివిధ రకాల పరీక్షలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ జోత్స్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, నాచారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిత్యానంద్, సీ.ఎం. ఓ.హెచ్ డాక్టర్ పద్మజ హెచ్ డాక్టర్ మమత, డి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి, డి ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ బాలకృష్ణ, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ పాల్గొన్నారు. హెల్త్ క్యాంప్ లో దాదాపు 350 మంది కార్మికులు కార్యాలయ సిబ్బంది పరీక్షలు చేయించు కున్నారు.

### గవర్నర్‌కు చిత్రపటం అందించిన
## మల్కాజ్‌గిరి చిత్రకారుడు



**అల్వాల్, జనవరి 27 (నినాదం):** మల్కాజ్ గిరి ప్రాంతానికి చెందిన మాగ్నిఫిసెంట్ ఆర్ట్ అకాడమీ మరియు గ్యాలరీ వ్యవస్థాపకులు చిత్రకారుడు రాజుగారి యశ్వంత్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు చిత్రాన్ని స్వయంగా చిత్రీకరించి ఆ చిత్ర పటాన్ని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు అందజేశారు ,ఈ సందర్భంగా చక్కని చిత్రం గీసి బహుకరించినయశ్వంతును గవర్నర్ అభినందించారు, ఇలాగే కళారంగంలో మహోన్నత స్థానం లోకి రావాలని ఆశీర్వదించారు. చిత్రకారుడు యశ్వంత్ మాట్లాడుతూ ఇంతటి అరుదైన అవకాశం రావడం గర్వకారణంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు, భవిష్యత్తులో మంచి చిత్ర కారుడి గా గుర్తింపు తెచ్చుకుంటానని అకాడమీలో విద్యార్థుల ప్రతిభకు అనుగుణంగా వారిని కూడా తీర్చి దిద్దుతాను అని అన్నారు.

## బస్తీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి

### డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 27 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ శ్రీరాంనగర్ "బి" లో బస్తీ వాసులతో కలిసి 125 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి.విజయ్ రామ్ రెడ్డి పర్యటిస్తూ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు దృష్టికి తీసుకెళ్లి సత్వరం పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు మాజిద్, మధుబాబు, భాస్కర్ రెడ్డి, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ అఖిల భారతీయ పూర్వ సైనిక్ సేవ పరిషత్ ఎక్స్ సర్వీస్మెన్ ఫ్యామిలీస్ అసోసియేషన్ మహిళా అధ్యక్షురాలిగా మోయి సుజాత



**అల్వాల్, జనవరి 27( నినాదం):** తెలంగాణ అఖిల భారతీయ పూర్వ సైనిక్ సేవ పరిషత్ ఎక్స్ సర్వీస్మెన్ ఫ్యామిలీస్ అసోసియేషన్ మహిళా అధ్యక్షురాలిగా అల్వాల్ బీజేపీ నాయకురాలు, బిజెపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి మోయి సుజాత ను ప్రాంతీయ అధ్యక్షులు కర్నల్ డాక్టర్. శ్రీనివాస్ రావు ప్రకటించారు. ఈ సందర్భంగా హానరబుల్ ఛైర్మెన్ గా సుంకరి ప్రియ రావును, జనరల్ సెక్రెటరీగా పత్తిపాక సరస్వతి, ట్రెజరర్ గా భవాని, జాయింట్ సెక్రెటరీ గా అనురాధ పేర్ల ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్వీస్మెన్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో అమలులోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి

### మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి వెల్లడి



**మేడ్చల్ కలెక్టరేట్ జనవరి 27 (నినాదం) :** మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చ ల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆలియాబాదు, మూడు చింతల పల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించ నున్నందున తేది 27-1-2026 సాయంత్రం నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి ననుసరించి ఎన్నికల కోడ్ అమ లులోకి వచ్చిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేది 28-1-2026 నుండి 30-1-2026 వరకు నామినేషన్లు స్వీకరించబడతాయని, నామినేషన్ల స్క్రూటిని తేది 31-1-2026 నుండి నిర్వహించి అనంతరం తేది 3-2-2026న మధ్యాహ్నం 3.00 గంటల వరకు అభ్యర్థులు విత్ డ్రా చేసుకునే అవకాశం ఉంటుందని, తుది జాబి తా అదేరోజు ప్రకటి స్తారని తెలిపారు. తేది. 11-2-2026 పోలింగ్ జరుగు తుందని, కౌంటి ంగ్ 13-2-2026న జరుగు తుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నిక లను సమర్థవంతంగా నిర్వహించాలని వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతా వరణంలో సమర్థవం తంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను నిర్వ హించేందుకు అవసరమైన కార్యచరణ, శాంతిభద్రతలను కాపా డుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పటిష్టంగా అమలు చేయాల న్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగ లు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగ తులకు రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.







## అధికారంలో ఎవరున్నా నాపని ప్రజాకోణంలోనే ఉంటది

### అన్ని బ్రిడ్జిలు రెండేళ్లలో పూర్తి చేయిస్తా

- పదవులు కాదు, ప్రజలు, ప్రజాస్వామ్యమే శాశ్వతం
- శుభకార్యాలు బలప్రదర్శనకాకూడదు
- పరస్పరం గౌరవం ప్రదర్శించుకోవాలి
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
- రైల్వే సబ్వే నిర్మాణ ప్రారంభానికి ఎమ్మెల్యేతో కలిసి హాజరు

**మల్కాజిగిరి,జనవరి 27(నినాదం):** అధికారంలో ఎవరున్నా నా పని మాత్రం ప్రజా కోణంలోనే ఉంటదని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం రూ 81 కోట్ల వ్యయంతో నిర్మించబోయే వాజ్ పేయి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి, సఫిల్ గూడ సబ్వే నిర్మాణాన్ని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిన్న చిన్న పనులకు కూడా రాష్ట్రంలోని కాంట్రాక్టర్స్ ముందుకు రావడం లేదన్నారు. అదీ ఈ రాష్ట్ర ప్రభుత్వ దుస్థితి అని ఎద్దేవా చేసారు.?తాను ప్రజల కోణంలోనే పనిచేస్తాతప్ప ఎవరు అధికారంలో ఉన్నారని చూసే వ్యక్తిని కాదని ఈటల స్పష్టంచేసారు.తాను మంత్రిగా ఉన్నప్పుడు రూ 800 కోట్లతో హుజురాబాద్ నియోజకవర్గంలో ఒక రోడ్డు వేయించానని ఈ సందర్భంగా గుర్తుచేసారు. అప్పుడు కేవలం పట్టాల మీదనే ఒక బ్రిడ్జికి రూ 6 కోట్లు మాత్రమే రైల్వే డిపార్ట్మెంట్ ఇచ్చేదన్నారు. దానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ నిధులు మంజూరు చేసే నిబంధన ఉండేదన్నారు.అలా సదరు బ్రిడ్జి పూర్తి కావడానికి చాలా ఆలస్యం అయ్యిందన్నారు.2014 లో హరీష్ రావు మల్కాజిగిరిలో



ఓ శిలాఫలకం వేసారని అది ఇంకా పూర్తి కాలేదని ఈటల ఎద్దేవా చేసారు.50 వేల కార్ల ప్రయాణానికే ఒక బ్రిడ్జి ఉండాల్సి ఉండగా, 10 లక్షల కార్ల ట్రాఫిక్ ఉన్నా నిర్మాణం చేపట్టకపోవటం సిగ్గుచేటన్నారు. 2022 లో కేంద్రం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రాలు సహకరించక రైల్వే ప్రాజెక్టులు ఆలస్యం కావటంతో, మొత్తం నిధులు రైల్వే ద్వారానే అందించాలనే సంస్కరణ చేసిన మహనీయుడు నరేంద్ర మోదీ అన్నారు. 1993లో బొల్లారంలోని ఒక బ్రిడ్జి కి శంకుస్థాపన చేసి, భూసేకరణ కూడా జరిగిందని, 33 ఏళ్లయినా పని మొదలు కాలేద న్నారు.ఎంఎంటిఎస్ రైల్వే లైన్ కి రూ 1043 కోట్లు ఖర్చు ప్రతిపాదన చేస్తే, అందులో రాష్ట్రం వాటం రూ 400 కోట్లు ఇవ్వలేదని ఆరోపించారు. అందుకే ఆ మొత్తం రూ 1043 కోట్లు రైల్వే డిపార్ట్మెంటే ఇచ్చి పూర్తి చేసిందని రాజేందర్ వివరించారు. తెలంగాణ గడ్డ మీద గుండాలు, ల్యాండ్ గ్రాబర్స్ భరతం పట్టడమే తన పని అని ఆయన హెచ్చరించారు. జిహెచ్ఎంసి సమావేశానికి హాజరై తాను మాట్లాడిన తర్వాతే తమ నియోజకవర్గానికి రూ 4 వేల కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. అలాగే రాజశేఖర్ రెడ్డి తన కొడుకు లాంటి వాడన్నారు, ప్రజలకోసం కష్టపడాలని తప్పక వారినుండిఆశీర్వాదం ఉంటుందని ఈటల సూచించారు. తాను పొత్తుల సద్దినని, కులం మతం అనే తేడా ఉండదని, తనకు ప్రజలే హైకమాండ్. వాళ్ళే దేవుళ్ళని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే తన దృష్టికి తెచ్చిన అన్ని పనులూ చేయించడానికి తన వంతు కృషి చేస్తానని,స్థానిక బ్రిడ్జీలన్నీ రాబోవు రెండేళ్లలో పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా శుభకార్యాలు బలప్రదర్శణకు వేదికలు కాకూడదని విపక్షాలకు సలహా ఇచ్చారు.రక్షణ మంత్రితో చర్చించి కంటోన్మెంటులోనూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తా నని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమం లో రైల్వే అధికారులు, మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ స్థానిక కార్పొరేటర్ లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

#### విద్యుత్ ఏఈ సాంబశివరావు



**జవహర్ నగర్, జనవరి 27 (నినాదం):** 11 కెవి ఫీడర్లు లక్ష్మీనరసింహ , ఆనంద నగర్, సాయిబాబా కాలనీ, మహంకాళి డెంటల్ కాలేజీ ప్రాంతాల్లో చెట్ల కొమ్మలను కత్తిరించడం విద్యుత్ లైన్ల మెయింటెనెన్స్ పనుల కారణంగా ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్ ఏఈ సాంబశివరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నాపూర్, లక్ష్మీనరసింహ కాలనీ, శివనగర్, ఆదర్శనగర్, వికలాంగుల కాలనీ, సింగల్ బెడ్ రూమ్, డబల్ బెడ్ రూములు, రేణుక నగర్, ముత్తుస్వామి కాలనీ, బీరప్ప గడ్డ, భగత్ సింగ్ నగర్ కాలనీ, గబ్బిలాల పేట, శాంతినగర్, రాజీవ్ నగర్, మోహన్ రావు కాలనీ, నవరసా గార్డెన్, సిపిఐ కాలనీ, జ్యోతి కాలనీ, ఆనంద నగర్, సాయిబాబా టెంపుల్, కమాన్ రోడ్, వెంకటేశ్వర కాలనీ, బాలాజీ నగర్ ప్రధాన రహదారిలో, విద్యుత్ ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## హర హర మహాదేవ శంభో శంకర.. మారుమోగిన నల్లమల

**కొల్చారం, జనవరి 27( నినాదం):** శ్రీశైలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా లోని ప్రసిద్ధ శైవ క్షేత్రము... హరహర మహదేవ శంభో శంకరా అంటూ భక్తుల గొంతులతో మారుమ్రోగుతూ నల్లమల అడవులలో కొండగుట్టల మధ్య గల శ్రీ మల్లికార్జునుని పవిత్ర క్షేత్రము... మెలికలు తిరుగుతూ, లోయలు దాటుతూ దట్టమైన అరణ్యాల మధ్య భక్తజనులను బ్రో చేందుకు వెలసిన పరమేశ్వరుని దివ్యధామం అయిన శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటి. స్వామి దర్శనార్థమై ప్రతి ఏటా 26 జనవరి న వెళుతున్న క్రమంలో భాగంగా సోమవారం మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారం నుండి యువత, భజన మండలి భక్తులు, ప్రజా ప్రతినిధులు జూలకంటి నాగేందర్ కండక్టర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులో తరలి వెళ్లారు. నల్లమల లోతట్టు ప్రాంతమైన భౌరాపూర్ చెరువు వద్ద వెలసిన భ్రమరాంబ అమ్మ వారికి రెడ్డిరాజులు, విష్ణుకుండినులు, చాళుక్యుల కాలంలో గుడి నిర్మించినట్టు చరిత్ర చెప్తున్నది. ఆదివాసీల సోదరి భ్రమరాంబికను శివుడు వివాహం చేసుకున్నందున చెంచు గిరిజనులు శివుడిని బావగా పిలుచుకొంటూ అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తుంటారు. మహాశివరాత్రి రోజున పూర్వం నుంచి చెంచులే ప్రత్యేకంగా శివపార్వతులకు కల్యాణంచేసే పద్ధతి నేటికీ కొనసాగుతున్నది. ఆ కాలంలోనే ఈ ఆలయానికి కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాలనుంచి భక్తులు తరలివచ్చేవారు. శ్రీశైలంలో వెలిసిన మల్లికార్జున ఆలయం ప్రాచుర్యంలోకి రావడంతో భక్తులు శివరాత్రి సందర్భంగా అక్కడికి వెళ్తున్నారు. ఈ ఆలయంలో పాండవులు, శ్రీరాముడు లాంటి పురాణ పురుషులు దర్శించుకుని పూజలు చేసారని చరిత్ర చెబుతుంది. శ్రీశైల దేవస్థానాన్ని రక్షించడానికి కొందరు రాజులు ఆలయం చుట్టూ కోటలాంటి పటి ష్ఠ కట్టడము నిర్మించారు. నాలుగు వైపులా నాలుగు పెద్ద ద్వారములు, సుదూరానికి సైతం కానవచ్చే బ్రహ్మాండమైన నాలుగు గోపురాలు, అత్యద్భుతమైన కట్టడాలుగా దేవాలయాలు నిర్మించారు. శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండవది, అష్టాదశ శక్తి పీఠములలో ఆరవది, దశ భాస్కర క్షేత్రములలో శ్రీశైలం ఆరవది. ఇంతటి మహత్తర శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు మహిళలు వెళ్లడంతో భక్తులు ప్రజలు



హర్షిస్తున్నారు. ఇప్పటికే పురాతన ఆలయాలే కాకుండా నూతనంగా రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణం పూర్తి కాగా పెద్దమ్మ, తిరుమలేష ని ఆలయాలు నూతనంగా నిర్మాణం అవుతున్నాయి. రంగంపేట ఆశ్రమ పీఠాధి పతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో కొల్చారం ఆధ్యాత్మిక కేంద్రంగా వెలసిల్లుతుంది. కొల్చారం నుండి అశోక్ గౌడ్, సార సుదర్శన్, రాజిరెడ్డి స్వామిల ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రాజగౌడ్, నాగభూషణం, రామకృష్ణ గౌడ్,ఆర్కేల నాగరాజు, లక్ష్మినారాయణ గౌడ్, దుర్గ ప్రసాద్ గౌడ్, కమ్మరి కృష్ణ మూర్తి, ఆగమయ్య, చలం రాములు, చింతల రామానుజం, భరత్ గౌడ్,వనమాల అనిల్, పార్తి గారి శేఖర్, వడ్డే రాజు,ఆశన్న గారి అంజయ్య, నేరల్ల సత్యనారాయణ, నేరల్ల మల్లయ్య, నాగరాజు స్వామి, సంజీవ్ రావు, ఆకుల సిద్దిరాములు,పాంద్ర శ్రీనివాస్, లంబాడి శ్రీను, గంధం కృష్ణ,ఎండుగుల యాదగిరి,శ్రీధర్ గౌడ్, మ్యాదరి సత్యనారాయణ, తెనుగు సహదేవ్,కోటయ్య, సంగయ్య, చాకలి శ్రీను, శ్రీశైలం మల్లిఖార్జున స్వామి, మహానంది, యాగంటి, జోగులాంబ వంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకొని టూర్ ను ముగించుకొని భగవంతుని కరుణాకటాక్షలతో తిరిగి కొల్చారం చేరుకున్నారు.

### పారిశుద్ధ కార్మికులకు ఆరోగ్య భద్రతపై అవగాహన

#### డిసి సమ్మయ్య



**రాజేంద్రనగర్ జనవరి 27 నినాదం :** అత్తాపూర్ సర్కిల్ పరిధిలో మంగళవారం డీసీ సమ్మయ్య ఆధ్వర్యంలో పరిశుద్ధ కార్మికులకు అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కార్మికులకు వారి హక్కులు, భద్రతా చర్యలు, ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కల్పిం చారు. అనంతరం పరిశుద్ధ కార్మికులను శాలువాలతో సత్క రించి వారి సేవలను అభినందించారు.ఈ సందర్భంగా డీసీ సమ్మయ్య మాట్లాడుతూ, "నగర పరిశుభ్రతకు పరిశుద్ధ కార్మికులు చేస్తున్న సేవలు అమూల్యమైనవి. వారు మన ఆరోగ్య రక్షకులు. వారి భద్రత, ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో స్వాతి పాల్గొని పరిశుద్ధ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. స్థానిక అధికారులు, సిబ్బంది మరియు పరిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## రోడ్లపై పారుతున్న మురుగునీరు

- పట్టించుకోని అధికార యంత్రాంగం
- ఇబ్బందులు పడుతున్న పాదచారులు, వాహనదారులు, స్కూల్ విద్యార్థులు
- ఓపెన్ నాన్నకు మధ్యలో జాలీలు ఏర్పాటు చేయాలని స్థానికుల సూచన

**కుత్బుల్లాపూర్, జనవరి 27 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారం చౌరస్తా నుండి ఎంబి గ్రామర్ స్కూల్, హోం జెండా వరకు ప్రధాన రహదారి మురుగునీటితో ప్రవహిస్తూ ఉంటుంది. ఈ రహదారి గుండా ప్రతినిత్యము పదుల సంఖ్యలో ఆర్టీసీ బస్సులతో పాటు స్కూలు కళాశాలకు చెందిన ప్రైవేట్ బస్సులు కారులు ద్విచక్ర వాహనాలు ఆటోలు వందలాదిగా తిరుగుతూ ఉంటాయి. రోడ్లపై మురుగునీరు పాడుతుండడంతో ఈ రహదారి గుండ వెళ్లి పాదచారులు, పాఠశాల విద్యార్థులు, ద్విచక్ర వాహరదారులపై మురుగునీరు వారి దుస్తులపై పడడంతో విద్యార్థులు



ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుర్గంధపూరితమైన మురుగునీరు దుస్తులపై పడడంతో ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్లలేక విద్యార్థులు పాఠశాలలో తోటి విద్యార్థులతో కూర్చొని పాఠాలు వినలేక అనేక అవస్థలు పడుతున్నారు. దీనికంతటికీ కారణం జిహెచ్ఎంసి వారు ఏర్పాటు చేసిన ఓపెన్ నాలాపై మధ్య మధ్యలో రోడ్లపై వెళ్లే మురుగునీరు వర్షపు నీరు ఓపెన్ నాలా లోకి వెళ్లే విధంగా జాలీలు ఏర్పాటు చేయకపోవడమే కారణమని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అనాలోచిత చర్యలకు తోడు రోడ్డుకి ఇరువైపులా నివాస, కమర్షియల్ నిర్మాణాలు చేపట్టే నిర్మాణదారులు ఓపెన్ నాలాలను సైతం ఆక్రమించి వారి నిర్మాణాలను ఏర్పాటు చేసుకోవడం, ఆనాలపై మురుగునీరు, వర్షం నీరు గాని వెళ్లే విధంగా ఏర్పాట్లు చేసుకోకపోవడం రోడ్డుకు ఇరువైపులా ఉండే నిర్మాణదారులు రోడ్డుపై వెళ్లే నీరు తమ నిర్మాణాలకు ఇబ్బంది కలగకుండా ఎత్తుగా నిర్మించుకోవడంతో ఈ సమస్యకు ప్రధాన కారణంగా పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి ఈ రహదారి పై ప్రవహిస్తున్న మురుగునీటిని రోడ్లపై ప్రవహించకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఓపెన్ నాలాపై మధ్యలో జాలీలు ఏర్పాటు చేసినట్లయితే రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు నీరు నాళాల్లోకి వెళ్లే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సామాజిక సేవా కార్యకర్త, పర్యావరణ పరిరక్షణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ జిహెచ్ఎంసి వారిని ప్రత్యేకంగా కోరుతున్నారు. ఓపెన్ నాలాలపై ఏర్పాటు చేసిన స్లాబ్ లను తొలగించి మధ్యలో నిండిన చెత్తాచెదారం మట్టిని తొలగించే విధంగా ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలని సందర్భంగా అధికారులు, సిబ్బందికి కోలా రవీందర్ ముదిరాజ్, స్థానిక ప్రజలు కోరారు.

## శాంతి, సేవాభావం పెంపొందించడంలో బ్రహ్మ కుమారీస్ సంస్థ విశేష కృషి

### బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జనవరి 27 (నినాదం):** కూకట్ పల్లి నియోజకవర్గం బాలా నగర్ డివిజన్ సాయి నగర్ లో బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్య ంలో నూతనంగా నిర్మితమైన "విశ్వ శాంతి భవనం" ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బ్రహ్మ కుమారీస్ రూరల్ వింగ్ వైస్ చైర్మన్ డాక్టర్ బి.కె.రాజు భైజి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై నూతన భవనాన్ని, ధ్యాన కేంద్రంను ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చైతన్యం, మానవ విలువలు, శాంతి సందేశాన్ని సమాజానికి విస్తృతంగా చేరవేసే లక్ష్య ఓముతో ఏర్పాటు చేసిన ఈ భవనం, ప్రజలకు మార్గదర్శకంగా నిలవనుందన్నారు. బ్రహ్మకుమారీస్ సంస్థ గత అనేక దశాబ్దాలుగా ఆత్మచింతన, శాంతి, సేవాభావం, నైతిక విలువలు పెంపొందించడంలో విశేష పాత్ర పోషిస్తూ, సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలను బలో పేతం చేస్తోందన్నారు. ఈ "విశ్వ శాంతి భవనం" ద్వారా యువతకు,



మహిళలకు, సామాన్య ప్రజలకు ఆధ్యాత్మిక అవగాహన, ధ్యానం, నైతిక జీవన విధానం పట్ల ప్రేరణ లభించనుంది. ఈ మహత్తర సేవా కార్య క్రమానికి తోడ్పడిన బ్రహ్మకుమారీస్ నిర్వాహకులకు, సేవా దారులకు, భక్తులకు హృదయపూర్వక అభినందనలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, బ్రహ్మ కుమారీస్ ఇంచార్జి బి.కె.సరోజినీ, బి.కె.జ్యోతి, బి.కె.మంజు, బి.కె.మాధవి, బి.కె.సత్య నారాయణ, బి.కె.సుధాకర్, బి.కె.నాందేవ్, నాయకులు వెంకటేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలంతా
# కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలి

**మా తండ్రి జగపతిరావుకు మైనార్టీలు అంటే ఎంతో అభిమానం ఉండేది**

**కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కరీంనగర్ అభివృద్ధి**

**31 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం**

**భారీ ర్యాలీ**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్, జనవరి 27(నినాదం):** కార్పొరేషన్ ఎన్నికల్లో కరీంనగర్ మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీతో దశాబ్దాలుగా మైనార్టీలకు ప్రత్యేక అనుబంధం సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఎన్నికల్లోను కాంగ్రెస్ కు అండగా నిలుస్తున్నారని చెప్పారు. మంగళవారం రోజున కరీంనగర్ లోని 31 డివిజన్ ఖాన్ పూరాలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ కార్యాలయాన్ని రాజేందర్ రావు ప్రారంభించారు. అంతకుముందు భారీ ర్యాలీతో రాజేందర్రావు తరలివచ్చారు. ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ నాయకులు మైనార్టీ నాయకులు, సోదరులు మహిళలు ప్రజలు రాజేంద్ర రావుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్ రావు మాట్లాడుతూ, కరీంనగర్లో అత్యధిక జనాభా ముస్లిం మైనార్టీ లేదేననీ, మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవు తుందని పేర్కొన్నారు. మా తండ్రి మాజీ ఎమ్మెల్యే జగపతిరావుకు మైనార్టీ సోదరులు అంటే ఎంతో ఆత్మీయత అభిమానం ఉండేదని గుర్తు చేశారు. మైనార్టీల సంక్షేమానికి జగపతిరావు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఇప్పటికి జగపతిరావుపై అభిమానం అలాగే ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ బిజెపికి ఓట్లు వేయడం వృధా అని పేర్కొన్నారు. ఢిల్లీలో ఉన్న బిజెపి గల్లీలో సమస్యలు పరిష్కరిం చదన్నారు. గల్లీలో సమస్యల పరిష్కారం కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని రోడ్లు పారిశు ద్ధ్యము డ్రైనేజీ తాగునీరు పోలీసు రెవెన్యూపరంగా ఏ పనైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిపెడుతుందని చెప్పారు. కరీంనగర్ మైనార్టీ సోదరులు కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో మైనార్టీలు కరీంనగర్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. తాను కరీంనగర్ మైనార్టీ సోదరులకు ఎల్లప్పుడూ ఎల్లవేళలా అర్ధరాత్రి అపరాత్రి అండగా ఉంటానని ఏ ఆపద వచ్చినా వెన్నుదన్నుగా ఉంటానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక బృహత్తర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్ డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రెహమాన్ ఖాదీర్ఖాన్ జాఫర్ హాజీ రజాక్ జియా తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు 31 వ డివిజన్ నాయకులు ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండేళ్ల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి శూన్యం

**-మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



**కరీంనగర్, జనవరి 27(నినాదం):** మంగళవారం రోజున కరీంనగర్ నగరంలోని తొమ్మిదవ డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. డివిజన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే గంగులకు స్థానిక డివిజన్ మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. కోతి బొమ్మ చౌరస్తా నుంచి, డివిజన్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా జై కేసీఆర్.. జై బిఆర్ఎస్.. కారు గుర్తుకు ఓటేద్దామంటూ ..నినాదాలు చేశారు. అనంత రం రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారం భించి స్థానికుల ఉద్దేశించి ఎమ్మెల్యే గంగుల మాట్లా డారు. కాంగ్రెస్ , బీజేపీ పార్టీ ప్రభుత్వాల పాలనలో తెలంగాణ రాష్ట్రం నలబై, యాబై ఏళ్లు దరిద్రాన్ని అనుభవించిందన్నారు. ఈ రెండేళ్ల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్ నగరానికి రెండు రూపాయల కూడా తీసుక రాలేదని విమర్శించారు. బిఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో తీసుకు వచ్చిన నిధులతో అభివృద్ధి చేస్తూ తామే ఆ నిధులు తీసుకువచ్చినట్టు గొప్పలు చెప్పుకుం టూ ఫోటోలు దిగుతున్నారని ఎద్దేవా చేశా రు. 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏంటో రెండేళ్ల కాలం లో కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు చేసిన విధ్వంసం ఏంటో విజ్ఞులైన ప్రజలు గమ నిం చాలనీ కోరారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలకు ఓటేస్తే మళ్లీ 50 ఏళ్లు దరిద్రానికి స్వాగతం పలికనట్టు అవుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మారుమూల ప్రాంతా న్ని కూడా అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల సంక్షేమమే బిఆర్ ఎస్ పార్టీకి ముఖ్యమన్నారు. మన పిల్లలు ఉన్నతంగా ఉండాలన్న.. నగరం అన్ని విధా ల అభివృద్ధి చెందాలన్నా బిఆర్ఎస్ పార్టీకే ఓటేయాలని ప్రజలను కోరారు. అబద్దాల హామీలతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని విమ ర్శించారు. కల్యాణ లక్ష్మి పథకం పైన తులం బంగారం, వృద్ధులకు 4000 రూపాయల పెన్షన్, ఆడబిడ్డలకు స్కూటీ తో పాటు 2500 రూపాయల భృతి ఇలా ఎన్నో దొంగ హామీలను ఇచ్చి ప్రజలకు ఆశ కల్పిం చి.. గద్దెనెక్కి ప్రజలకు చేసిన హామీలను మరిచి పోయి నిరంకుశ పాలన కొనసాగిస్తుందని ప్రభుత్వాన్ని విమర్శిం చారు. ఈ రెండేళ్ల కాలంలో చేయని అభి వృద్ధి మూడేళ్లలో ఏం చేస్తారని ప్రశ్నించారు . నగర పాలక సంస్థ మేయర్ పీఠం బిఆర్ ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ ను అన్ని విధాల అభివృద్ధి చేశామని.. మళ్లీ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి పట్టం కడితే నగరాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గంగులతో పాటు బిఆర్ ఎస్ పార్టీ నగరశాఖ అధ్యక్షులు చల్ల హరి శంకర్, స్థానిక డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జంగిలి లత - ఐలెందేర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు మర్రి భావన- సతీష్, దిండి గాల మహేష్, గందె మాధవి- మహే ష్, నలువాల రవీందర్, మాజీ అర్బన్ బ్యాం క్ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, మాజీ సుడా డైరెక్టర్ నేతి రవివర్మ, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు సతీష్ పాల్గొన్నారు.

# తనుగులలో కాంగ్రెస్ నాయకుల నిరసన

**జమ్మికుంట, జనవరి 27 (నినాదం) :** జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల గ్రామంలో బీజేపీ ప్రభుత్వం ఇటీవల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టంలో పేరు మార్పు,నూతన మార్గదర్శకాలకు నిరసనగా వెంటనే ఆ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథు లుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు,కరీంనగర్ టీపీసీసీ అబ్జర్వర్, నమిండ్ల శ్రీనివాస్,టీపీసీసీ అబ్జర్వర్ మహమ్మద్గౌస్, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పథకాలను తీసివేయడం తప్ప కొత్తగా ఏవీతీసుకురావట్లేదని,ప్రజలకు ఉపయోగపడే పథకాలు తీసివేయడం తప్ప బీజేపీ చేసింది ఏం లేదని అన్నారు. ఈ పథకం కొనసాగించాలని ఏకగ్రీవ తీర్మానాలు చేశారు.ఈ కార్యక్రమంలో తనుగుల గ్రామ సర్పంచ్ జక్కే కిరణ్, మాచనపల్లి గ్రామ సర్పంచ్ పర్లపల్లి విజయ్,మడిపల్లి గ్రామ సర్పంచ్ పసుల తిరుమల-వెంకటేష్,వావిలాల గ్రామ సర్పంచ్ కొండ అర్జున్,నగురం గ్రామ సర్పంచ్ కవ్వంపల్లి సంపత్, నాగారం గ్రామ సర్పంచ్ కటకం మమత-ప్రదీప్,భీంపల్లి సర్పంచ్ వాసాల శ్రీనివాస్,జమ్మికుంట మండల అధ్యక్షుడు పరశురామ్,మండల అధ్యక్షురాలు తోట స్వప్న,పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్,మార్కెట్ డైరెక్టర్లు,కరీంనగర్ యూత్ జిల్లా కార్యదర్శి సజ్జు,జిల్లా సెక్రెటరీ నాగరాజు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్,ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లూరి సదానందం, వాసాల రామస్వామి, మైనారిటీ నాయకులు, మహిళా నాయకురాల్లు పాల్గొన్నారు.



## టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు మూడేళ్లు

**కరీంనగర్, జనవరి 27(నినాదం):**



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మానవ వనరులు ఐటి, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నాం. 11 ఉమ్మడి జిల్లాలలో 226 రోజులు 3,132 కిలోమీటర్లు పాదయాత్ర చేసి చరిత్రలో నిలిచిపోయిన నారా లోకేష్ గొప్ప నాయకుడు అయ్యారు. పాదయాత్ర సక్సెస్ చేయాలని యువకులు ముందుకు రావడం సంతోషదాయకం. పాదయాత్రలో గ్రామాల సమస్యలు తెలుసుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేసిన ఘనత నారా లోకేష్ కే దక్కుతుంది. రాష్ట్ర ప్రజల కోసం, పార్టీ కోసం కుప్పం నుంచి పాదయాత్ర గళం-మహాగళం పాదయాత్ర చేసి కూటమిని అధికారంలోకి తీసుకొచ్చి, ఆంధ్రప్రదేశ్ దశా దిశా మార్చిన నాయకుడు నారా లోకేష్ అని వంచ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, యువత కోసం నారా లోకేష్ పడుతున్న తపనను ప్రపంచ దేశాలు అభినందిస్తున్నాయి అన్నారు.

## అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్లో బంగారు పతకాలు



**కరీంనగర్, జనవరి 27(నినాదం):** ఆంగ్ల భాషలో పట్టు సాధించాలని, పట్టు సాధించడం ద్వారా అనేక అవకాశాలు ఉంటాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులకు అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో బంగారు పతకాలు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరికి ఇంగ్లీష్ చాలా అవసరమని ఈ భాష ద్వారా అనేక ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలుపుతూ, ప్రతి ఒక్కరూ ఇంగ్లీష్ భాష మీద పట్టు సాధించడానికి శ్రద్ధ వహించాలని సాధన చేయటానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఉపాధి అవకాశాలు రావడమే కాకుండా పటిష్టమైన స్థానంలో స్థిరపడతారని అభిప్రాయపడ్డారు. చాలామంది విద్యా అర్హతలు లేకపోయిన కేవలం ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ ద్వారా కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారని ఇందుకు కఠోరమైన సాధన తో పాటు నిర్విరామంగా కృషిచేసి అవకాశం మెరుగుపరచుకోవడమే కాకుండా సద్వినియోగం చేసుకొని అందరికంటే పై చేయి సాదించాలన్నారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ తాహసీల్దార్కు సన్మానం

**మెట్పల్లి, జనవరి 26 (నినాదం):**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ మెట్పల్లి తాహసిల్దార్గా ఎంపికై జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న తాహసిల్దార్ ఎస్. నీతను మంగళవారం పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయంలో జగ్గ సాగర్ గ్రామ సర్పంచ్ పుల్ల సాయగౌడ్ జగన్ ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుల్ల సాయగౌడ్ జగన్ మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆకాంక్షించారు. తాహసిల్దార్ నీత సేవలు ఆదర్శప్రాయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కొముల రాజు, పాల్ రెడ్డి, దేవనపల్లి సాగర్, చేపూరి రఘు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ"పుర"ఎన్నికలు

**-15 వార్డుల్లో మొదలైన రాజకీయ వేడి**



**ధర్మపురి ప్రతినిధి, జనవరి 27 (నినాదం):** రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో మూడుముఖాల రాజకీయ యుద్ధం కొనసాగనుంది. ధర్మపురిలో 15 వార్డుల్లో కాంగ్రెస్బీఆర్ఎస్బీజేపీ పార్టీల అభ్యర్థులు అధికారమే లక్ష్యంగా లెక్కల రాజకీయంకు తెరలేపారు. ధర్మ"పుర" ఎన్నికలు ఈసారి సాధారణ పోటీగా కాకుండా మూడుముఖాల రాజకీయ సమరంగా మారనున్నాయని చర్చలు ప్రారంభమయ్యాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తమదైన శైలిలో అధికారంలోకి రాగానే చేపట్టిన పలు పథకాలను నమ్ముకుని ప్రజల ముందుకు వెల్లుతోంది. గత ఆధిపత్యాన్ని ఈసారి సైతం పుర ఎన్నికల్లో నిలుపుకోవాలని బీఆర్ఎస్ పావులు కదుపుతూ గెలుపు గుర్రాల అభ్యర్థుల వేట మొదలుపెట్టింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి ఇప్పటికే గ్రామీణ స్థాయిలో బలంగా పుంజుకున్నప్పటికీ ఈసారి పట్టుబలంగా సాధించి ఎదగాలని ప్రయత్నిస్తోంది. మూడు పార్టీలూ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ధర్మపురిలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. 15 వార్డుల్లో గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల వ్యూహాలు పదునెక్కుతున్నాయి. అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ ప్రచారం చేస్తుంటే, గత పాలనను గుర్తు చేస్తూ బీఆర్ఎస్ ఎదురుదాడికి దిగుతోంది. మరోవైపు, మార్పు నినాదంతో బీజేపీ క్షేత్రస్థాయిలో పట్టు పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. మాటల యుద్ధం, ఆరోపణలుప్రత్యారోపణలతో ఇప్పటికే సామాజిక మాధ్యమాల్లోప్రచారం మొదలైంది. రోజురోజుకీ తీవ్ర రూపం దాలుస్తోంది. ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు ఏవైనా జరిగితే ఫిర్యాదు చేయాలని ఎన్నికల సంఘం నియమావళి ఉన్నప్పటికీ పలు వార్డుల్లో పలువురు అభ్యర్థులు ఓటర్లను బెదిరింపులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరిస్థితి చేజారకుండా ఉండేందుకు పోలీస్ శాఖ నిఘా పెంచి అక్రమాలకు తావులేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పోలింగ్ రోజు ప్రశాంతంగా సాగేందుకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లపై అధికారులు కసరత్తు ప్రారంభించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,బందోబస్తు ఏర్పాట్లపై జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. పలు కేంద్రాలను పరిశీలించారు. ధర్మపురి మున్సిపాలిటీ భవిష్యత్ పాలన దిశను నిర్ణయించే ఈ ఎన్నికలు రాజకీయ పార్టీలకే కాదుప్రజలకు కూడా కీలకంగా మారాయి. లెక్కల రాజకీయం మధ్య ప్రజాస్వామ్య విలువలు నిలబడతాయా? అన్న ప్రశ్నకు సమాధానం ఓటర్ చేతిలోనే ఉందన్న భావన క్షేత్రస్థాయిలో వినిపిస్తోంది. అధికార గణితం, ప్రతిపక్ష రాజకీయాలు, మార్పు నినాదాల మధ్య నలిగిపోకుండా ప్రజాస్వామ్యం నిలబడాలంటే ధర్మపురి ఓటరు ఈసారి ఓటును కాదు, తీర్పునే ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది.

## నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్ల పరిశీలన



**కరీంనగర్, జనవరి 27(నినాదం):** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మునిసిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మంగళవారం రోజున సందర్శించి డివిజన్ల వారీగా నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. అభ్యర్థులు వచ్చే మార్గం వెళ్లే మార్గం వేరువేరుగా ఉండాలని, నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లకు, చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులకు, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు, హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నోటిఫికేషన్ ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలించారు. పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ, నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని గౌస్ ఆలం అన్నారు.

## ఎన్నికల వేళ పోలీస్ పర్యవేక్షణకు పదును

**-పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి**



**ధర్మపురి ప్రతినిధి, జనవరి 27 (నినాదం):** రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో ధర్మపురి మున్సిపల్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా పరిశీలించారు. గోదావరి తీరంలో ఏర్పాటు చేయనున్న మున్సిపల్ పరిధిలోని 3 వార్డులకు సంబంధించిన 6 పోలింగ్ బూత్ లను జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకట రమణ , ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ డా. జి ప్రభాకర్ తో కలిసి పరిశీలించారు. ఓటర్లు వచ్చి వెళ్లే మార్గాలతో పాటు ఇతర వసతుల గురించి ప్రిన్సిపల్ డా. జి . ప్రభాకర్ ను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ఎన్నికల నిర్వహణలో ఎలాంటి వైపరీత్యాలు చోటుచేసుకోకుండా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లలో ఏ చిన్న లోపం కూడా జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగాసాగేందుకు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు

## నామినేషన్ల స్వీకరణకు షెడ్యూల్ విడుదల

**- మున్సిపల్ కమిషనర్ మోహన్**

**మెట్పల్లి, జనవరి 27 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న 2వ మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ మంగళవారం ఎన్నికల షెడ్యూల్ను ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకారం జనవరి 28 నుంచి 30 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. నామినేషన్ల స్వీకరణ మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న మెప్మా భవనంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్లో 1వ వార్డు నుంచి 9వ వార్డు వరకు, మొదటి అంతస్తులో 10వ వార్డు నుంచి 26వ వార్డు వరకు నామినేషన్లు స్వీకరిస్తారని వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు తమకు కేటాయించిన తేదీల్లో నామినేషన్ పత్రాలను సమర్పించాలని కమిషనర్ సూచించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలను సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు



**కరీంనగర్, జనవరి 27(నినాదం):** మార్కెట్ రోడ్డు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రోజున స్వామివారి కళ్యాణం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి పొన్నం మంజుల కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది. తిరుపతి తిరుమల దేవస్థానం నుండి ప్రత్యేకంగా టీటీడీ డిప్యూటీ ఈఓ లోక్ నాథ్ స్వయంగా తిరుమల తిరుపతి దేవస్థానం నుండి స్వామి కల్యాణం కోసం తీసుకువచ్చిన పట్టు వస్త్రాలను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆర్ డి ఓ మహేష్, ఆలయ ఈఓ, ధర్మకర్తలతో తో కలిసి సమర్పించడం జరిగింది. అనంతరం స్వామి కళ్యాణం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపం లో వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరైనారు. ఈ కార్యక్రమం లో మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి దంపతులు, పొన్నం రవిచంద్ర దంపతులు, గుడి ధర్మకర్తలు, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలవేళ
# కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

**-బిఆర్ఎస్ పార్టీలో చేరిన డాక్టర్ సురంజన్**



**జమ్మికుంట, జనవరి 27 (నినాదం):** ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ సురంజన్ ఆదివారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం డాక్టర్ సురంజన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుకున్న స్థాయిలో ఆదరణ లేదని, జమ్మికుంట మున్సిపాలిటీలో గెలిచే అభ్యర్థులే కరువయ్యారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని నమ్మకం ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ రెండు సంవత్సరాలు గడిచినప్పటి కీ నెరవేర్చడం లేదని అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో ఎదురు ఉండదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి, కేడీసీసీ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, మాజీ ఎంపీపీ వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు భాస్కర్, దిలీప్,రమేష్ పాల్గొన్నారు.

## ప్రజల్లో దేశభక్తి పెంపొందించడమే లక్ష్యంగా నిత్య జనగణమన

**-గంద్రపల్లిలో జాతీయ గీతాలాపన ప్రారంభించిన సర్పంచ్**



**జమ్మికుంట, జనవరి 27 (నినాదం) :** జమ్మికుంట మండలం గంద్రపల్లె సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గతంలో జమ్మికుంట పట్టణ సీఐ గా గతంలో పనిచేసి ప్రస్తుతం కాజీపేట ఏసీపి గా విధులు నిర్వహిస్తున్న పింగిలి ప్రశాంత్ రెడ్డి నిత్య జనగణమన కార్యక్రమాన్ని జమ్మికుంటలో ప్రారంభించి జమ్మికుంట పేరును జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారు. అదే బాటలో ఇటీవల నూతనంగా ఎన్నికైన గంద్రపల్లె టిఆర్ఎస్ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ తమ గ్రామంలో సైతం నిత్య జనగణమన కార్యక్రమాన్ని ప్రారంభించాలని సంకల్పించి గ్రామస్తుల సహకారంతో జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామంలో ప్రారంభించినట్లు వారు తెలిపారు. గ్రామస్తుల కోరిక మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటలకు జాతీయ గీతాలాపన చేయడం జరుగుతుందని ఆ సమయంలో గ్రామస్తులు ఎక్కడి వారు అక్కడే నిలబడి నిత్య జనగణమన గీతాన్ని ఆలపించాలని గ్రామస్తులు తీర్మానించుకొని ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ భవనంపై రెండు మైకు లను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. దీని ద్వారా యువతతో పాటు ప్రజల్లో దేశభక్తి పెంపొందుతుందని ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామస్తులకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## 5వ వార్డు
# బీజేపీ అభ్యర్థిగా శివ

**కల్వకుర్తి, జనవరి 27 (నినాదం) :**



కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు తిమ్మరాశి పల్లి బీజేపీ అభ్యర్థిగా పానుగంటి శివకుమార్ ను పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. మున్సిపాలిటీ పరిధిలో ని మొత్తం 22 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులను నిలబెట్టేందుకు ఆ పార్టీ అధిష్ఠానం కసరత్తు మొదలుపెట్టింది. ఏ వార్డులో అయితే పోటీ లేదో ఆ వార్డు అభ్యర్థులను ముందుగానే ప్రకటించి ప్రచారం చేసుకోవాలని పార్టీ అధిష్ఠానం సూచించినట్లు తెలిపారు. నాపై నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించిన భారతీ య జనతా పార్టీ నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాజీ ఎమ్మెల్యే బొల్లంకు పోలీసుల నోటీసులు



**కోదాడ,జనవరి27(నినాదం):** పోలీసుల యాక్టు 30 అమరుల ఉన్న సందర్భంలో 24న కోదాడ పట్టణంలో చేలో కోదాడ నిరసన ర్యాలీ నిర్వహించటం నిబంధనల ఉల్లంఘన అని పేర్కొంటూ సోమవారం మాజీ ఎమ్మెల్యే బొల్లమల్ల యాదవ్ కు పోలీసులు నోటీసులు అందించారు.. అందుకు మాజీ ఎమ్మెల్యే స్పందించారు నిరసన ర్యాలీని తాము ప్రశాంతంగా నిర్వహించామని ప్రజలకు , వాహనాల రాకపోకలకు ఎలాంటి సౌకర్యం కలిగించలేదన్నారు అయినప్పటికీ పోలీసులు అందిచిన నోటీసులకు చట్టబద్ధంగా సమాధానం చెబుతానన్నారు

## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



**మునుగోడు, జనవరి 27 (నినాదం):** మునుగోడు నియెజక వర్గ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గత 5 సంవత్సరాల క్రితం 14 రూములు నిర్మించారు. అట్టి భవనానికి రంగులు లేకుండా వదిలేశారు. అందువల్ల స్కూల్ బిల్డింగ్ లోని రూములకు రంగులు లేకుండా అసౌకర్యంగా కనపడుతున్నదని విద్యార్థిని, విద్యార్థులకు సౌకర్యంగా లేదని వేంటనే స్కూల్ కు రంగులు వేసే విధంగా చూడాలని కోరుతూ, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సమక్షంలో, వినతి పత్రం అందజేసిన ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు బొడ్డు నాగరాజు గౌడ్. ఈ కార్యక్రమంలో, తెలుగు బిసి ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు. మాదగోని నరేందర్ గౌడ్, జీ.నర్సంహ్మా, మునుగాల శ్రీనివాస్ చారి, పోలే వెంకటేశ్వర్లు, ప్రశాంత్ చారి ఎ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ అండర్ 16 జట్టుకు మిర్యాలగూడ వాసి ఎంపిక



**మిర్యాలగూడ జనవరి 27( నినాదం):** మిర్యాలగూడ పట్టణ హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసి కద్తాల మహీధర్ వెంకటయ్య కుమారుడు ఉమ్మడి నల్గొండ జిల్లా బాలుర విభాగంలో అండర్-16 హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కు వికెట్ కీపర్, బ్యాట్స్మెన్ గా ఎంపిక కావడం జరిగింది. 2025-26 సంవత్సరమునకు క్లియో ఎరి నాలో కోచింగ్ తీసుకుని ఎన్నిక కావడం పట్ల కుటుంబ సభ్యులు,మిత్రులు,కోచ్ కావలి వెంకన్న,రాజు అభినందనలు తెలియచేసారు.కోచ్ లు ప్రత్యేకమైన శ్రద్ధ చూపించి నన్ను ఈ స్థాయిలో నిలబెట్టారు.మాతల్లిదండ్రుల సహకారంతో ముందుకు వెళ్లాను.ముందు ముందు అందరి ప్రోత్సాహంతో ఉన్నత స్థాయికి ఎదగడానికి మీ దీవెనలు కావాలి.నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు,ధన్యవాదములు అని మహీదర్ తెలియచేసారు.

## దివ్యాంగుల సహాయ ఉపకరణాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**మునుగోడు, జనవరి 27 (నినాదం):** తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో, మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను పంపిణీ చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన దివ్యాంగులకు 6 టీవీఎస్ జూపిటర్ స్కూటీలు, నాలుగు ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మునుగోడు గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, నియోజకవర్గంలోని నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన సేవలు సులభంగా అందించడమే లక్ష్యం

### రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ ప్రతినిధి జనవరి 27 (నినాదం):** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను సులభంగా, వేగంగా అందించాలనే లక్ష్యంతో రూ.30 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన హెల్త్ ఎటిఎం- ప్రైమ్ టేర్ మిషన్, ఈసీజీ మిషన్?ను. రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు.మంగళవారం జిల్లా ప్రభుత్వ కేంద్ర ఆస్పత్రిలో క్రిటికల్ కేర్ విభాగంలో అత్యద్భున్నాక మిషన్స్ ను ప్రారంభించారుమంత్రి మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచే ఆధునిక నిర్ధారణ సౌకర్యాలు అందుబాటులోకి రావడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు ఖరీదైన ఆసుపత్రులకు వెళ్లకుండానే ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు




చేయించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు.ఈ హెల్త్ ఎటిఎంలో ఈసీజీ, బీపీ, బ్లడ్ షుగర్, పల్స్, బాడీ టెంపరేచర్, ఆక్సిజన్ సాచ్యురేషన్ వంటి పరీక్షలు తక్కువ సమయంలో నిర్వహించవచ్చని తెలిపారు. పరీక్షల ఫలితాలు డిజిటల్ రూపంలో వెంటనే లభించడం వల్ల వైద్యులు సరైన చికిత్స సూచించేందుకు సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు.గ్లాకోమియా కంటి పరీక్ష ఈ కంటి పరీక్షలు చేస్తారు కంటి విభాగంలో వచ్చే సమస్యలను రెట్టిన దెబ్బతిందా లేదా తెలుసుకోవడానికి ఉపయోగిస్తారు. ప్రైమ్ టేర్ మిషన్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సదుపాయాలు ప్రివెంటివ్ హెల్త్ కేర్ను బలోపేతం చేస్తాయని, హృదయ సంబంధిత వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడంలో ఈసీజీ మిషన్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి వివరించారు.భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇటువంటి హెల్త్ ఎటిఎంలను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ రెవిన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ స్థానిక సంస్థల ఇంచార్జ్ కలెక్టర్ వై అశోక్ రెడ్డి సూపర్డెంట్ నేత నరసింహారావు ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, స్థానిక అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు

### కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 27 (నినాదం):** మున్సిపల్ సాధారణ ఎన్నికలు పకడ్బందీగా, పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించే విధంగా కృషి చేయాలని రాష్ట్ర ఎనికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. మంగళవారం ఎన్నికల నోటిఫికేషన్ జారి చేసే ముందు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, రాష్ట్ర డిజిపి బి.శివధర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. జనవరి 28 నుండి 30వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, 31న స్క్రూటినీ, వ్యాలిడిటీ ఉన్న నామినేషన్ల విడుదల, ఫిబ్రవరి 1న ఆర్డీఓ కు అప్పీల్ చేసుకునే అవకాశం, ఫిబ్రవరి 2న అప్పిల్ పరిష్కారం, ఫిబ్రవరి 3న మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు సాయంత్రానికి నామినేషన్ల తుదిజాబితా విడుదల ఉంటుందన్నారు. ఫిబ్రవరి 11న ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నిక నిర్వహణ, ఫిబ్రవరి 13వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందని షెడ్యూల్ విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. 80 వార్డులకు గాను 6 ఎస్.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి బృందాలను ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిపారు. పోలీస్ శాఖ సహకారంతో అత్యంత పకడ్బందీగా ఎన్నికల నియమ నిబంధన మేరకు పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో చేపట్టిన కట్టుదిట్టమైన భద్రతనే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈసారి పార్టీల గుర్తుపై ఎన్నికలు ఉంటాయి కాబట్టి మరింత పగడ్బందీగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసేవిధంగా జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్



సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రవర్తన నియమావళిపై దిశా నిర్దేశం చేశారు. జనవరి, 27న ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున తక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో వచ్చిందని తెలిపారు. 24 గంటల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాంగణాల్లో రాజకీయ నాయకుల ఫ్లెక్సీ లు, క్యాలండర్ లు, గోడ పైన రాతలు తొలగించాలని, విగ్రహాలకు తొడుగులు వేయాలని, 48 గంటల్లో పబ్లిక్ స్థలాల్లో, 72 గంటల్లో ప్రైవేట్ స్థలాల్లో ఫ్లెక్సీలు తొలగించాలని ఆదేశించారు. జనవరి 28 న ఉదయం10 గంటలకు అన్ని రిటర్నింగ్ కార్యాలయాల్లో ఎన్నికల నోటిఫికేషన్ ఫారం-1 విడుదల చేసి 10.30 నుండి నామినేష్ల స్వీకరణ ప్రారంభించాలని ఆదేశించారు.నామినేషన్ సెంటర్లలో నిబంధనల ప్రకారం అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఏ ఒక్క కొత్త అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి వీలు లేదని, ఎన్నికల ప్రవర్తన నియమావళినీ కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, వనపర్తి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిపిఓ రఘునాథ్ రెడ్డి, మిగతా మున్సిపాలిటీల కమిషనర్లు, సిపిఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుంది

### ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్




**మిర్యాలగూడ జనవరి 27 (నినాదం) :** ప్రజా ప్రభుత్వం దివ్యాంగులకు ఎప్పుడు అండగా ఉంటుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం తెలంగాణ దివ్యాంగుల సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్యాంగులకు సహాయ ఉపకరణములు బ్యాటరీ వీల్ చైర్స్ ఎలక్ట్రికల్ మోటార్ త్రి విల్లర్స్ బైక్స్ పంపిణీ చేశారు.ఆధ్వర్యంలో లబ్దిదారులకు హెల్మెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, దివ్యాంగుల, వయోవృద్ధుల సాధికారక శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు చేయూత అందించేందుకు నిర్వహిస్తున్న ఈ వినూత్న కార్యక్రమానికి మా మిర్యాలగూడ నియోజకవర్గ వివ్యాధులు అందరి తరపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు.గడిచిన రెండున్నర సంవత్సరాలలో ప్రజా పాలనలో రాష్టంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజల ఆశీర్వాదాలు అందుకుంటున్నాము అని అన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగులకు అందరికీ ఎల్లప్పుడూ అండగా ఉంటానని, అన్నల వారి ముందు ఉంటానని తెలియజేశారు.. ఈ కార్యక్రమం అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

- ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు భూపాలపల్లి మున్సిపాలిటీకి నిర్వహిం చనున్న 2వ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ నోడల్ అధికారులను నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో మాన్‌పవర్ మేనేజ్‌మెంట్, శిక్షణ, బ్యాలెట్ బాక్సులు, రవాణా, మెటీరియల్ మేనేజ్‌మెంట్, ఖర్చుల పర్యవేక్షణ, మీడియా, హెల్ప్‌లైన్, ఫిర్యాదుల పరిష్కారం, నివేదికలు, మైక్రో అబ్జర్వర్లు తదితర కీలక అంశాలకు జిల్లా స్థాయిలో బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. నోడల్ అధికారులు జిల్లా ఎన్నికల యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, ఆదేశాల ప్రకారం విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా ఎలాంటి పొరపాటుకు తావులేకుండా విధులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు.

**ఎన్నికల నిర్వహణలో ఆర్ఓల విధుల కీలకం..**

రాబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఆర్ఓల విధులు అత్యంత కీలకమైనవని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయ సమావేశపు హాలులో ఆర్ఓలకు, ఏఆర్ఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్ఓలు, ఏఆర్ఓలు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించారు. నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ ప్రక్రియ, పోలింగ్ నిర్వహణ, పోలింగ్ ముగిసే వరకు అన్ని దశల్లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ఎప్పటి కప్పుడు రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చే మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని ఆయన స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, ఆర్ఓలు, ఏ ఆర్ఓలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుదురుపల్లిలో దొంగతనం



**మహాదేవపూర్ జనవరి 27,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కుదురుపల్లిలో దొంగతనం జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుదురుపల్లి గ్రామానికి చెందిన బాధితుడు చల్ల దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం రెండు రోజుల క్రితం మేడారం జాతరకు వెళ్లగా అతని ఇంట్లో విలువైన సామాన్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. కాగా గతంలో అతని ఇల్లు షార్ట్ సర్క్యూట్ కు గురికాగా సుమారు రెండు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని, ఆ తర్వాత మరోసారి ప్రమాదం సంభవించిందని దీని కారణంగా వేరే ఇంటిలో ఉంటున్నానని తెలిపారు. జాతరకు వెళ్లి వచ్చేవరకు విలువైన సామాన్లు దొంగలించడంతో బాధితుడు ఆవేదనకు గురయ్యాడు. వెంట వెంట జరుగుతున్న సంఘటనలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నానని ఆయన వివరించారు. ఇంట్లో సుమారు 40 వేల రూపాయల విలువైన సామాన్ల ను దొంగలు ఎత్తుకెళ్లిపోయారని తెలిపారు.

# ఉత్తం అవినీతి అక్రమాలపై ఇక యుద్ధమే...!

### సూట్ కేస్‌తో వచ్చిన ఆయనకు నేడు వేల కోట సంపాదన!!

### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ,జనవరి27 (నినాదం):** నాడుగృహ నిర్మాణ శాఖ నుండి నేడు పౌర సరఫరాల భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా వేలకోట్ల అవినీతి అక్రమాలకు పాల్పడిన ఉత్తంకుమార్ రెడ్డిని మంత్రివర్గ నుండి బర్త్ రఫ్ చేసేదాకా ఇక యుద్ధమేనని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.. సోమవారం కోదాడలోని ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు... సీఎంఆర్ఎఫ్ అవినీతి అంశంలో తనను అభాసుపాలు చేసేందుకేదళిత బిడ్డ రాజేష్ ను పోలీసులు చిత్రహింసలకు గురిచేసి చంపిన ప్రధాన బాధ్యుడైన తమ సామాజిక వర్గానికి చెందిన చిలుకూరుఎస్సై సురేష్ రెడ్డిని కాపాడు కునేందుకు ఉత్తమ్ దంపతులు వడిగట్టారని విమర్శించారు .ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధారాలతో సహ రిమాండ్ లోనే పోలీసులు చంపారని నిరూపించినప్పటికీ ఇప్పటివరకు ఎస్ఐ ని సస్పెండ్ చేయకపోవడం శోచనీయమన్నారు.. తక్షణమే వారిపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మంత్రివర్గ నుండి తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై తాను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధిష్ఠానం రాహుల్ గాంధీ ఖర్గే కేసి వేణుగోపాల్ కు లేఖ పంపినట్టు పేర్కొన్నారు.. అధికార పార్టీ కార్యకర్తలా వ్యవహరిస్తూ, వాట్సాప్ గ్రూపులో వ్యక్తిగత మెసేజీలు పెడుతూ టిఆర్ఎస్ నేతలను కించపరుస్తూ తన బాధ్యత మరచినందునే పట్టణ సీఐపై ఇప్పటికే తాను ఎస్పీ డీజీపీకి ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. . ఒక సూట్ కేసుతో 1994లో కోదాడకు దిగుమతి అయిన ఉత్తంకుమార్ రెడ్డి నేడు వేల కోట్లు ఎలా సంపాదించారో అర్థం చేసుకోవాలన్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి నుండి నేడు పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రిగా అక్రమార్జనతో వేలకోట్లు దండుకున్నారని విమర్శించారు.. ఇప్పుడు మంత్రి అయిన తొలి రోజుల్లోనే మిల్లర్ల నుండి రెండు వేల కోట్లు ముక్కు పిండి వసూలు చేశారని



తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. ఆయన చేసిన అవినీతిపై తమ వద్ద ప్రతిదానికి సాక్షాదారాలు ఉన్నాయని మంత్రి పదవి నుండి తొలగించేదాకా వదిలిపెట్టనన్నారు.. తన జీవితం తెరిచిన పుస్తకం అని 20 సంవత్సరాల కాలంలో రాజకీయాల్లో కోట్ల రూపాయలు నష్టపోయానే కానీ ఎక్కడ గుర్తు పడలేదు అన్నారు.. అవినీతి అంశంలో బహిరంగ చర్చకు సిద్ధమన్నారు.. మంత్రి తన అవినీతి బట్టబయలు ను ప్రశ్నించకుండా, దళిత బిడ్డ రాజేష్ దుర్మరణం పై తమ దంపతులపై వస్తున్న ఆరోపణలను పక్కతో పట్టించేందుకు తమ పార్టీ అనుచరులతో దిష్టిబొమ్మలు తగలబెట్టిస్తున్నారని ఇదేమి తనకు కొత్త కాదని దాని కోదాడలో అడుగుపెట్టిన దగ్గర నుండి ఇప్పటివరకు ఆయన చేయని కుట్ర లేదన్నారు. ఈ కుట్రలకు ఉడత ఊపులకు తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదన్నారు.. .. ఆంబోతుల కొట్లాడితే లేగ దూడలే మరణిస్తాయని వాస్తవాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు అర్థం చేసుకొని వ్యవహరించాలన్నారు.. అవినీతిని కప్పుపుచ్చుకునేందుకు మధ్యవర్తులతో బీఆర్ఎస్ లో చేరేందుకు కూడా దిగజారాడని ఎద్దేవా చేశారు.. బిఆర్ సమయంలో ఆయకట్ట చివరి ప్రాంతమైన మోతే నడిగూడెం మునగాల వరకు ఎస్సారెస్పీ నీళ్లతో బీడు భూములు సస్యశ్యామలమైతే నీళ్ల మంత్రిగా ఉన్న ఉత్తం హయాంలో నేడు నేలమర్రి తదితర గ్రామాలలో తిరిగి బోర్లు వేసుకుని దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# వాహనాలన్నీ మేడారం వైపే..!

- ఖాళీ అవుతున్న గ్రామాలు
- పోలీసుల భారీ బందోబస్తు

**మహాదేవపూర్ జనవరి 27 (నినాదం):** నేటి నుండి ములుగు జిల్లా మేడారంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరకు వాహనాలన్నీ మేడారం వైపే వెళుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని గ్రామాల్లో నుండి ట్రాక్టర్లు, వివిధ వాహనాల ద్వారా సమ్మక్క సారలమ్మ దర్శనం కోసం భారీగా వెళ్తున్నారు. దీంతో గ్రామాలన్నీ ఖాళీ అవుతున్నాయి. అంతేకాకుండా పోరుగునే ఉన్న మహారాష్ట్ర ,చత్తీస్గడ్ రాష్ట్రాల నుండి భారీగా భక్తులు తరలి వెళ్తున్నారు. మంచిర్యాల, కొమురం భీం, ఆదిలాబాద్ జిల్లాల నుండి వాహనాలు మహాదేవపూర్ గుండా వెళు తుండడంతో మండల కేంద్రంలో వాహనాల



రాకపోకలతో రద్దీగా మారింది. ఏ వాహనాన్ని చూసిన మేడారం వైపే వెళుతుండటం విశేషం.

**పోలీసుల భారీ బందోబస్తు**

మేడారం వైపు వెళ్లే వాహనాలకు ఏలాంటి ఇబ్బందులు చోటుచేసుకోకుండా మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై పవన్ కుమార్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించే విధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# ఒక తల్లి చెప్పే మాటే కుటుంబ ప్రాణాలకు కవచం





### ఎస్పీ సునీతా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 27(నినాదం) :** ఒక తల్లి చెప్పే మాటే కుటుంబ ప్రాణాలకు కవచమని జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి చెప్పారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అలైవ్ -- అరైవ్" కార్యక్రమంలో భాగంగా 10వ రోజు మంగళవారం పెద్దమందడి మండల కేంద్రంలోని రైతువేదికలో అయ్యప్ప రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, పాత్రికేయులు, పోలీసులకు హెల్మెట్ ప్రాముఖ్యత, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.అనంతరం అయ్యప్ప రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ వారి సహకారంతో 65 హెల్మెట్లను పాత్రికే యులు, పోలీస్ సిబ్బంది, మహిళలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కుటుంబంలో పిల్లలు, భర్తలు, అన్నదమ్ములు సురక్షితంగా ఇంటికి చేరాలంటే మహిళలు వారికి హెల్మెట్ వినియోగంపై నిరంతరం గుర్తుచేయాలన్నారు.హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన నిబంధన మాత్రమే కాకుండా, కుటుంబ ఆనందాన్ని కాపాడే భద్రతా కవచమని, మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా గ్రామస్థాయిలో రోడ్డు భద్రత సందేశాన్ని విస్తరించాలని, తమ కుటుంబాలతో పాటు సమాజాన్ని కూడా ప్రమాదాల నుంచి రక్షించాలన్నారు. అమ్మ మాటలోనే భద్రత ఉంది భార్య సూచనలోనే భర్త జీవితం ఉందని, పిల్లల చిరునవ్వుల కోసం హెల్మెట్ తప్పనిసరని, హెల్మెట్ ధరించమని అడగడం హెల్మెంట్ ధరించకుండా వెళ్లనివ్వడం ప్రమాదమని చెప్పారు.రెండు చక్రాల వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అది చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా కుటుంబ ప్రాణాలను కాపాడే భద్రతా కవచమని అన్నారు. మహిళలు తమ భర్తలు, పిల్లలు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపకుండా కచ్చితంగా గుర్తుచేయాలని, అదే నిజమైన కుటుంబ బాధ్యతని భర్త బయటకు వెళ్లేటప్పుడు హెల్మెట్ ఉందా అని అడగడం భార్య ప్రేమ...పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించడం తల్లి బాధ్యతని హెల్మెట్ ధరించమని చెప్పడం ఒక మాట కాదు కుటుంబాన్ని ప్రమాదాల నుంచి కాపాడే భద్రతని ఎస్పీ అన్నారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల పాత్ర కీలకం

- ఎస్పీ సునీతా రెడ్డి వెల్లడి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 27(నినాదం):** నేరాల నియంత్రణ, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి చెప్పారు. పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన10 అధునాతన సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సీసీ కెమెరాల మానిటరింగ్ ను గ్రామపంచాయతీ కార్యాలయం భవనంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతోపాటు ప్రజలను, గ్రామస్తులను భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అందుకు గ్రామస్తులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పోలీసుల సహకారంతో వెల్టూర్ గ్రామంలోనే కాకుండా ఈ పెద్దమందడి మండలంలో మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని తెలిపారు.జిల్లాలో నేరాలు నిర్మూలించడానికి, ఎలాంటి అల్లర్లు జరిగిన సీసీ కెమెరాల ద్వారా గుర్తించి నిందితులను అరెస్టు చేయడం జరుగుతుందని, వెల్టూర్ నుండి కాకుండా వనపర్తి కమాండ్ కంట్రోల్ నుండి వీక్షించడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో అధునాతన



సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన గ్రామస్తులను ఎస్పీ అభినందించి వారిని ఘనంగా సన్మానించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.తమ తమ నివాస ప్రదేశాల్లో అర్ధరాత్రి వేళల్లో ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. తెల్లవారుజామున ఇండ్ల ముందు వాకిలి శుభ్రం చేసేటప్పుడు,రోడ్లపై వాకింగ్ చేసే సమయాల్లో బంగారు ఆభరణాలను ధరించరాదని సూచించారు. దొంగతనాల నివారణకు, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు పోలీసు వారికి ఎంతో ఉపయోగపడుతున్నాయని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ రాంబాబు, పెద్దమందడి ఎస్సై జలంధర్ రెడ్డి, వెల్టూర్ సర్పంచ్ అశోక్, మాజి సర్పంచ్ బాలచంద్రయ్య, మాజి వైస్ ఎంపీపీ సాక వెంకటయ్య, గ్రామ రైతు కమిటీ సంఘం నాయకులు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి నిదర్శనం నినాదం



**నూతనకల్,జనవరి 27 (నినాదం)** సమాజంలో దాగి ఉన్న సమస్యలను వెలికి తీసి ప్రజల గొంతుక నిలుస్తున్న నినాదం పత్రిక అని టిక్యతండా గ్రామ సర్పంచి లావుద్య జ్యోతిసుధాకర్ అన్నారు.మంగళవారం సర్పంచ్ నివాసం లో నినాదం పత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అధికారులకు మధ్య వారాధిగా నిలిచి బాధ్యతయుత జర్నలిజాన్ని కొనసాగిస్తుందని కొనియాడారు. నిజాయితీతో కూడిన పత్రిక ధర్మమే సమాజంలో మార్పుకు దోహదపడుతుందని,ఆ దిశగా నినాదం పత్రిక చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని పేర్కొన్నారు.

## మధిరలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భట్టి శంకుస్థాపన





**మధిర, జనవరి 27 (నినాదం):** మధిర మున్సిపాలిటీలో మంగళ వారం ఉదయం సమగ్ర స్మార్ట్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి మరియు మధిర నగరానికి వైరా నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణం కొరకు శంకుస్థాపనలు చేయడం జరిగింది. సమగ్ర స్మార్ట్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కొరకు అంచనా విలువ 75 కోట్ల రూపాయలు, వైరా నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణం కొరకు అంచనా విలువ 65 కోట్ల రూపాయలను కేటాయించడం అయినది. అలాగే మధిర లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు ట్రై సైకిల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

## అవినీతి అక్రమాలపై నినాదం శోధన కథనాలు అభినందనీయం

### పత్రికలు నిజాయితీగా తమ వంతు పాత్ర పోషించాలి

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్



**కుత్బుల్లాపూర్, జనవరి 27 (నినాదం)** సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై నినాదం దినపత్రిక శోధించి ప్రచురించే కథనాలు సమాజంలో ప్రేరణత్మకంగా ఉండటం అభినందనీయమని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ తెలిపారు. మంగళవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి హిల్ కౌంటీ లోని ఆయన నివాసంలో నినాదం దినపత్రిక 2026 నూతన సంవత్సర కాలమాని ని ఆయన ముఖ్య అనుచరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాసాని వీరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో పత్రికలు సామాజిక సేవలో, సమాజ ఉద్ధరణలో తమ వంతు పాత్రను నిజాయితీగా పోషించాలని సూచించారు. నినాదం దినపత్రిక అనతి కాలంలోనే అన్ని వర్గాల ప్రజల ఆదరణ పొందడం అందుకు పత్రిక యాజమాన్యం, సిబ్బంది చేస్తున్న కృషికి నిదర్శనం అన్నారు. వార్తలు అందించడంలో ప్రత్యేక కథనాలు ప్రచురించడంలో నినాదం దినపత్రిక అనునిత్యం పెద్దపత్రికలతో సమాణంగా పోటీ పడుతూ ముందు సాగుతున్నారని పేర్కొన్నారు. మరింత పట్టుదలతో నినాదం దినపత్రిక యాజమాన్యం, సిబ్బంది విశేష కృషి చేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలిచే ప్రత్యేక దినపత్రికగా నినాదం ప్రాచుర్యం పొందాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నినాదం దినపత్రిక కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ (రిపోర్టర్ ) సంజీవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రగిరి సతీష్, వెంకట్ రెడ్డి, సునీల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే అభివృద్ధి సాధ్యం

### బొట్టుగూడ పాఠశాల 8 కోట్లతో ప్రతీక్ ఫౌండేషన్ అన్ని రంగులతో అభివృద్ధి

### నా శేష జీవితం ఈ పాఠశాల కోసం పనిచేస్తా

### రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ ప్రతినిధి జనవరి 27( నినాదం )** బొట్టుగూడ పాఠశాల నిర్మాణం నా చిరకాల కోరిక. పేదవాడు చదువుకోవాలి. చదువుతోనే అభివృద్ధి సాధ్యము" రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోమటిరెడ్డి అన్నారు. మంగళవారం కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8 కోట్ల రూపాయల వ్యయంతో నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్మించిన బొట్టుగూడ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను ప్రారంభించారు. అనంతరం అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎలాంటి వసతులు లేకుండా నిర్వహిస్తున్న బొట్టు గూడ పాఠశాలకు శాశ్వత భవన నిర్మాణం చేపట్టి, అధునాతన హంగులు కల్పించాలన్నది తన చిరకాల కోరిక అని అన్నారు. 2500 గజాల స్థలంలో అన్ని అత్యాధునిక వసతులతో బొట్టుగూడ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను నిర్మించడం జరిగిందని, పేదవాడు చదువుకోవాలని ,చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమని మంత్రి అన్నారు. బొట్టు గూడ ప్రభుత్వ ప్రాథమిక ,ఉన్నత పాఠశాల రొటీన్ పాఠశాల కాదని, సంప్రదాయ విద్య కాకుండా అన్ని రకాల నైపుణ్యాలను అభివృద్ధి చేసే విధంగా ఒక పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా వాల్డాఫ్ విద్యా విధానాన్ని ఈ పాఠశాలలో అమలు చేయడం జరుగుతుందన్నారు. పాత సిలబస్ తో పాటు, సీబీఎస్ఈ ని కూడా అమలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పాఠశాల ద్వారా అనుభవాత్మక విద్యను నేర్పించడం జరుగుతుందని తెలిపారు.

“ఈ రోజుల్లో మనం చూస్తున్న సంప్రదాయ విద్య, ఎక్కువ మార్కులు, ర్యాంకుల చుట్టూనే తిరుగుతోంది. పిల్లలను ఆలోచించేందుకు కాకుండా కేవలం గుర్తుపెట్టుకుని పరీక్షలు రాయమని ఒత్తిడి చేస్తోంది. ఈ ఒత్తిడిలో పిల్లల సహజ కుతూహలం, సృజనాత్మకత నశించిపోతున్నాయి. చదువు ఒక ఆనందకరమైన ప్రయాణంగా కాకుండా ఒక పోటీగా మారుతోంది. ఈ పరిస్థితిని మార్చాలనే ఆలోచనతోనే మేము వాల్డార్ఫ్ విద్యా విధానం నుంచి ప్రేరణ పొందాం. వాల్డార్ఫ్ విద్య ప్రకారం పిల్లలు మూడు విధాలుగా ఎదగాలి – ఆలోచన, భావన,కార్యాచరణ. అందుకే మా పాఠశాలలో అనుభవాత్మక విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నాం. గార్డెన్ పనుల ద్వారా సహనం నేర్పిస్తున్నాం, ప్రకృతితో అనుబంధం పెంచుతున్నాం. కుండల తయారీ, రాయి చెక్కుదల ద్వారా ఏకాగ్రతను, సృజనాత్మకతను పెంపొందిస్తున్నాం. ఇసుకతో ఆటల ద్వారా పిల్లల కల్పనాశక్తిని విస్తరిస్తున్నాం. నృత్యం, యోగా ద్వారా శరీరం–మనస్సుకు సమతుల్యత తీసుకొస్తున్నాం.

ఇండోర్ ఆటల ద్వారా సామాజిక, భావోద్వేగ నైపుణ్యాలను పెంచుతున్నాం.

అదే సమయంలో పిల్లలు ఆధునిక ప్రపంచంలో పోటీ పడాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని కూడా మేము విస్మరించలేదు.

అందుకే పూర్తిగా డిజిటల్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటు చేశాం. ఆధునిక కంప్యూటర్ ల్యాబ్, స్టెమ్ విద్య పరిచయం, మంచి గ్రంథాలయం, స్పోర్ట్స్ రూమ్స్, లిఫ్ట్ సదుపాయం, స్మార్ట్ లెర్నింగ్ టూల్స్—— ఇవన్నీ పిల్లలకు బలమైన సాంకేతిక అవగాహన ఇవ్వడానికే. ఈ పాఠశాల సంప్రదాయ విద్యకు, వాల్డార్ఫ్ ప్రేరణతో కూడిన విద్యకు మధ్య ఉన్న సమతుల్యమైన సమ్మేళనం. పాఠ్యాంశాలు మారవు. కానీ వాటిని నేర్చుకునే విధానం మాత్రం మారుతుంది. అదే విషయాల్లో సృజనాత్మకతను, కార్యాచరణను, జీవన నైపుణ్యాలను జోడిస్తున్నాం. అందుకే మా పిల్లలు బలమైన మౌలిక అవగాహనతో ఎదుగుతున్నారు. వారు పరీక్షలకు సిద్ధంగా ఉంటారు, వృత్తులకు సిద్ధంగా ఉంటారు, అంతకంటే ముఖ్యంగా పోటీజీవితానికి సిద్ధంగా ఉంటారు. నల్గొండ జిల్లాలో నిరుద్యోగ యువత నైపుణ్యాల పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగానే నైపుణ్యాల అభివృద్ధి సంస్థను నిర్మించడం జరిగిందని తెలిపారు. ఉస్మానియా ,కాకతీయ తర్వాత మహాత్మా గాంధీ యూనివర్సిటీనే అతిపెద్ద యూనివర్సిటీగా ఉందని, ఇటీవలే మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎల్ ఎల్ బి ,బీ ఫార్మసీ, కోర్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎస్ఎల్ బిసీ వద్ద నిర్మిస్తున్నామని ,రాష్ట్రవ్యాప్తంగా 20 వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. పిల్లలపై ఒత్తిడి లేకుండా విద్య నేర్పించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. నల్గొండ అభివృద్ధిలో భాగంగా 800 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు తీసుకొని రావడం జరిగిందని, రానున్న రెండేళ్లలో నల్గొండ రూపురేఖలను మార్చడం జరుగుతుందని అన్నారు. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల ద్వారా మంచి విద్యను అందించడం పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని ,పాఠశాల ద్వారా ఆణిముత్యాల లాంటి విద్యార్థులను తయారు చేయాలని, ఐఏఎస్, ఐపీఎస్, సైంటిస్టులను తీర్చిదిద్దాలని, అలాగే పేదవారి చదువు కోసం సహకారం అందించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బొట్టు గూడ పాఠశాల ప్రవేశాల ఆధారంగా అవసరమైతే అదనపు గదులను నిర్మిస్తామని ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి , నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర, గ్రంథాలయ సంస్థ అధ్యక్ష్యులు హఫీజ్ ఖాన్,ప్రతీక ఫౌండేషన్ సీఈఓ గోనా రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు అధికారులు, పాఠశాల హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు



## జననాయగన్‌కు మరోమారు చుక్కెదురు

### సింగిల్ బెంచ్ తీర్పును పక్కన పెట్టిన హైకోర్టు

విజయ్ కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన 'జన నాయగన'కు మరోసారి చుక్కెదురైంది. 'జన నాయగన' యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ తీర్పును మద్రాసు హైకోర్టు మంగళవారం పక్కనపెట్టింది. మరోసారి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని తిరిగి సింగిల్ బెంచ్‌ను ఆదేశించింది. సెన్సార్ బోర్డుకు తన వాదనలు వినిపించడానికి న్యాయపరమైన అవకాశాలు ఇవ్వాలని మద్రాసు హైకోర్టు పేర్కొంది. అలాగే, ఈ వ్యవహారాన్ని రివైజింగ్ కమిటీకి పంపిన నిర్ణయం సరైనదా కాదా.. అనే అంశాన్ని సింగిల్ జడ్జి స్వేచ్ఛగా పరిశీలించి నిర్ణయం తీసుకోవచ్చని హైకోర్టు పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తగినవిధంగా మరోసారి విచారణ చేసి ఆదేశాలు జారీ చేసే అధికారం సింగిల్ బెంచ్‌కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ సినిమా విడుదల మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

## ఓంశాంతితో కల నెరవేరిందన్న ఈశా



ప్రతినాయకుడిగానూ సత్తాచాటాలని ఉందని నటుడు, దర్శకుడు తరుణ్ భాస్కర్ అన్నారు. నటుడిగా కంటే డైరెక్టర్‌గా ఉండడమే తనకు ఇష్టమన్నారు తరుణ్ భాస్కర్. కానీ, జీవితంలో ఒక్కసారైనా పూర్తి నెగెటివ్ రోల్‌లో నటించాలనే కోరిక ఉందన్నారు. ఆయన, ఈషారెబ్బా జంటగా నటించిన చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః'. ఎ.ఆర్. సజీవ్ దర్శకుడు. మళయాల మూవీ 'జయ జయ జయ జయహే' కి రీమేక్‌గా రూపొందిన ఈ సినిమా జనవరి 30న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తరుణ్ ఆసక్తికర సమాధానాలు చెప్పారు. ఇకపోతే ఎప్పట్నుంచో తాను ఎదురు చూస్తున్న పాత్ర ఈ సినిమాతో దొరికిందని, దాంతో ఇందులోని శాంతి పాత్రని వందశాతం మనసుపెట్టి చేశానన్నారు ఈషారెబ్బా. స్వతహాగా తనకు యాక్షన్ ప్రధానమైన సినిమాలంటే ఇష్టమనీ, ఈ సినిమాలోని యాక్షన్ కోణం కూడా తనకు ఎంతో త్రుప్తినిచ్చిందన్నారు. అచ్చ తెలుగు కథానాయికైన ఈషారెబ్బా 'ఓం శాంతి శాంతి శాంతిః' చిత్రంలో నటించారు. ఇందులో తరుణ్‌భాస్కర్ కథానాయకుడు. మంచి కథతో రూపొందిన సినిమా ఇది. అబ్బాయిలు, అమ్మాయిలు... అందరూ కనెక్ట్ అయ్యే బలమైన కథ. ఆలోచన రేకెత్తించే సందేశం ఉన్నా, అది కూడా హాస్యకోణంలోనే ఉండటం ఈ సినిమా ప్రత్యేకత. నేను శాంతి అనే యువతిగా కనిపిస్తా. కరోనా సమయంలో నేను నేర్చుకున్న మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ ఈ పాత్రకి బాగా పనికొచ్చిందన్నారు. గోదావరి నేపథ్యంలో సాగే ఈ కథలో పాత్రలన్నీ ఆ యాసలో మాట్లాడుతుంటాయి. నేను పుట్టి పెరిగింది తెలంగాణలో అయినా, మా అమ్మ తరపు బంధువులంతా రాజమండ్రికి చెందినవారే. దాంతో నాకు ఆ యాస మాట్లాడటం పెద్దగా ఇబ్బంది అనిపించలేదు. తరుణ్‌భాస్కర్ మాత్రం చాలా జాగ్రత్తలు తీసుకుని డబ్బింగ్ చెప్పారు. సినిమాలో చెంపదెబ్బకు సంబంధించిన సన్నివేశాలు చాలానే ఉంటాయని ముందే తెలుసు. అయితే చట్నీ అంటిన చేత్తో కొట్టే సన్నివేశంలో నిజంగానే గట్టిగా కొట్టారు తరుణ్ భాస్కర్. సన్నివేశం పండాలని, చట్నీ ముఖానికి అంటుకోవాలని దర్శకుడు నిజంగానే కొట్టమన్నారట. ఆ సన్నివేశంలో కనిపించే నా కన్నీళ్లు నిజమైనవే. సన్నివేశం పూర్తయ్యాక నిజంగానే ఏడ్చేశానన్నారు.

NINADAM CINEMA



## పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ ముమ్మాటికీ నిజం

### మెగాస్టార్ వ్యాఖ్యలతో విభేదించిన గాయని చిన్మయి శ్రీపాద





చిత్రపరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్‌లాంటివి ఉండవని చిరంజీవి చేసిన కామెంట్స్‌తో గాయని చిన్మయి శ్రీపాద విభేదించారు. ఇవి లేకుండా సినీ పరిశ్రమ లేదని ఖరాఖండిగా చెప్పారు. సినిమాలో అవకాశం కావాటంలే..లొంగిపోవాలన్నది నిజమని చెప్పారు. పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ ఉందని ఆమె అన్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఎక్స్ వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఇండస్ట్రీలో నిబద్ధత అనే పదానికి పూర్తి భిన్నమైన అర్థం ఉందని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. సినీ పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ సమస్య ఎక్కువగా ఉంది. కమిట్‌మెంట్ ఇవ్వకపోతే కొత్త వారికి అవకాశాలు రావు. సాధారణంగా కమిట్‌మెంట్ అంటే నిబద్ధత అనే అర్థం. కానీ, ఇండస్ట్రీలో మాత్రం దాని అర్థం వేరు. కొందరు పురుషులు ఈ పదాన్ని ఉపయోగించి మహిళల నుంచి ఏవేవో ఆశిస్తారు. గతంలో ఓ ప్రముఖ సింగర్ ఇండస్ట్రీలో ఎదురైన చేదు అనుభవాలకు భయపడి ఈ రంగాన్నే వదిలి వెళ్లిపోయింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంతోమంది ఇక్కడ వేదికలపై స్పీచ్‌లు ఇస్తూనే ఉన్నారని చిన్మయి తెలిపారు. తాను కూడా గతంలో లైంగిక వేధింపులు ఎదుర్కొన్నట్లు చెప్పారు. తన తల్లి సమక్షంలోనే ఎంతో నమ్మిన ఒక పెద్దాయన తనతో తప్పుగా ప్రవర్తించాడని అసహనం వ్యక్తం చేశారు. చిరంజీవి ఓ లెజెండ్ అని ఆమె అన్నారు. ఆయన తరంలో నటీనటులంతా ఒకరితో ఒకరు స్నేహభావంతో ఉండేవారని.. పరస్పరం గౌరవించుకునే వారని చెప్పారు. లెజెండ్‌లతో కలిసి వర్క్ చేసిన వారు కూడా తన దృష్టిలో గొప్పవారేనని చిన్మయి తెలిపారు. ఇటీవల 'మన శంకరవరప్రసాద్ గారు' సక్సెస్ మీట్‌లో చిరంజీవి ఇండస్ట్రీ గురించి మాట్లాడారు. 'సినీ ఇండస్ట్రీ అద్దం లాంటిది. మనం ఎలా ఉంటామో అలాంటి ఫలితమే వస్తుంది. ఎవరైనా సరే సినీ ఇండస్ట్రీలోకి వస్తానంటే వారిని ప్రోత్సహించాలి. ఇది గొప్ప ఇండస్ట్రీ 'ఇక్కడ నెగెటివ్ పీపుల్ ఉంటారు. చేదు అనుభవాలు ఎదురవుతాయి' అనుకుంటే అది నీ తప్పిదం. నువ్వు నిక్కచ్చిగా ఉంటే ఎవరూ అవకాశం తీసుకోరు. క్యాస్టింగ్ కౌచ్‌లాంటివి ఉండవు . నువ్వు ప్రొఫెషనల్‌గా ఉండాలి. కొత్త టాలెంట్‌కు ఎప్పుడూ ప్రోత్సాహం లభిస్తూనే ఉంటుంది' అని ఆయన అన్నారు. అయితే చిరంజీవి వ్యాఖ్యలతో చిన్మయి విభేదించారు.

## మేలో దేవర-2 షూటింగ్ మొదలు

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర'కు సీక్వెల్‌పై అప్డేట్ వచ్చింది. 2024లో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మంచి ఆదరణను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత దీనిపై పెద్దగా అప్‌డేట్స్ రాకపోవడంతో నెట్టింట రకరకాల వార్తలు ప్రచారమయ్యాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత సుధాకర్ ఓ కార్యక్రమంలో 'దేవర 2'అప్‌డేట్ పంచుకున్నారు. ఈ ఏడాది మేలో దీని సీక్వెల్ పనులు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాదిలో సినిమాను విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. దీంతో అభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. 'దేవర' విడుదలై ఏడాదైన సందర్భంగా గతేడాది సెప్టెంబర్‌లో నిర్మాణసంస్థ ఈ సీక్వెల్‌పై ఓ పోస్ట్ పెట్టింది. 'ప్రపంచం ఎప్పటికీ గుర్తుపెట్టుకునే పేరు ఇది. తాను పంచిన ప్రేమ, తాను చూపిన భయం.. ఎప్పటికీ మర్చిపోలేరు. 'దేవర 2' కోసం అందరూ సిద్ధంగా ఉండండి' అని పేర్కొంది. 'దేవర 2'పై కొరటాల గతంలో కొన్ని ఇంటర్వ్యూల్లో మాట్లాడి అంచనాలు పెంచేశారు. మొదటిభాగం కంటే రెండో భాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని ఆయన వెల్లడించారు. పార్ట్`1లో చూసింది 10 శాతమేనని.. రెండో భాగంలో 100శాతం చూస్తారన్నారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుందని చెప్పారు

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787